పంచదార
పంచదారకు బదులుగా "షుగరైన్ టాబ్లెట్స్" వాడండి. ఒకబిళ్ల ఒక గిన్నెడు ఏ పానీయమునైనను తీపి చేయును. వెయ్యి బిళ్లల సీసా రు 8/-బం. పోస్టేజి, ప్యాకింగు ఉచితము. జాబులు యింగ్లీషులో వ్రాయవలెను.
The Red Star Chemical Works
Manufacturers of SodaWater essences, Face Powder etc.
63 Princess Street, Bombay 2.

ఆంధ్రపత్రిక.

ది ఆంధ్రరేడియో డీలర్సు కాన్ఫరెన్సు
గుంటూరులో
జూన్ 1 వ తేదీన జరుగును.
అందరు పాల్గొన ప్రార్థితులు.
డెలిగేటు ఫీజు 5-0-0 మాత్రము.
సెక్రటరీ
పోస్టుబాక్సు 59, గుంటూరు.

The Andhra Patrika, Madras, } Regd No. 1118. Vol. 34 No. 36 MONDAY 12th May 1947 వెల ఒకఅణా {Founder: K. Nageswara Rao

పండిట్ నెహ్రూ

యం. ఎ. జిన్నా


సర్దార్ పటేల్

లియాఖత్ అలీఖాన్


సర్దార్ బల్దేవ్

అధికార దత్తతకు బ్రిటిష్ ప్రభుత్వ పథకం

వచ్చే శనివారం కాంగ్రెస్, లీగ, సిక్కు నాయకులతో వైస్రాయి చర్చలు

రౌండ్ టేబిల్ సభకు రావలసినదిగా ప్రధాన పక్ష ప్రతినిధులకు ఆహ్వానం

న్యూఢిల్లీ, మే 10: "మే 17 వ తేదీ శనివారంనాడు తనను కలుసుకోవలసిందని రాజప్రతినిధి కాంగ్రెసు, ముస్లింలీగు, సిక్కు ప్రతినిధులను ఆహ్వానించాడు; వచ్చే సంవత్సరం భారతదేశానికి సంపూర్ణస్వాతంత్ర్యం ఉపలబ్ధం అవడానికి వీలుగా, అధికారదత్తతను ఈ లోపున ఎలా ఉపక్రమించి కొనసాగించాలి అన్న విషయమై బ్రిటిష్ ప్రభుత్వం తయారుచేసిన ఒక పథకాన్ని రాజప్రతినిధి ఈ సమావేశంలో నాయకులకు నివేదిస్తాడు" అని నేటి రాత్రి ఒక అధికార ప్రకటన వెలువడింది.

భారతదేశ తాత్కాలిక ప్రభుత్వ ఉపాధ్యక్షుడైన పండిట్ నెహ్రూ, సర్దార్ పటేల్, ముస్లింలీగ్ అధ్యక్షుడైన ఎమ్. ఏ. జిన్నా, లీగు కార్యదర్శియున్నూ ఆర్థిక శాఖా సభ్యుడున్నూ అయిన లియాకతాలీఖాన్, శౌర్యవంతమైన సిక్కు అల్పసంఖ్యాకవర్గానికి ప్రాతినిధ్యం వహించే సర్దార్ బలదేవసింగ్ గారలు సమావేశానికి ఆహ్వానింపబడినవారని ప్రభుత్వ ప్రకటన తెలుపుతున్నది.

ఆ నాడే, అనగా మే 17 వ తేదీ అపరాహ్ణం తనతో సమావేశం కావలసిందని, రాజప్రతినిధి సంస్థానాల రాయబారసంఘంలో పాల్గొనివున్న నరేంద్రుల ప్రతినిధులను కూడా ఆహ్వానించాడు. సిమ్లాలో ఉన్న రాజప్రతినిధి నివాసంనుంచి ఈ ప్రకటన వెలువడింది; వైకౌంటు మౌంటుబాటెన్, మౌంటుబాటెన్ సతి ఇక్కడ వారంరోజులపాటు మకాము చేస్తారు.

"భారతీయులకు అధికారమును ఏ విధంగా దత్తత చెయ్యాలి అన్న విషయమై బ్రిటిష్ ప్రభుత్వం ఇటీవల తయారుచేసిన పథకాన్ని వివేదించడానికే ఈ సమావేశం ఉద్దేశించబడినదన"ని అధికార ప్రకటన తెలుపుతోంది

భారతీయ నాయకులతో దీర్ఘ సమావేశ పరంపరలు జరిపినపిమ్మట రాజకీయపరిస్థితిపై లార్డు మౌంట్‌బాటెన్ తయారుచేసిన నివేదికనూ, సూచించిన విపాల్పులనూ, వైస్రాయి ఉన్నత సలహాదారులలో ఒకరైన లార్డు ఇస్మే బ్రిటిష్ ప్రభుత్వానికి అందజేసి ఇప్పటికి దాదాపు వారంరోజులైంది. ఇక ఏమాత్రం జాగుచేసినా పరిస్థితి పూర్తిగా చేయి జారిపోతుందనీ, ఈ విషమపరిస్థితిని నివారించడానికి "తక్షణ చర్య" గైకొనడం అవసరమనీ, లార్డు మౌంట్‌బాటెన్ బ్రిటిష్ ప్రభుత్వాన్ని తీవ్రంగా హెచ్చరించినట్లు విశ్వసనీయంగా తెలియవచ్చింది.

రాజప్రతినిధికి రాజకీయ సలహాదారైన సర్ కాన్రాడ్ కార్‌ఫీల్డును, రాజప్రతినిధి ఆంతరంగిక కార్యదర్శిఅయిన జార్జి ఎబెల్‌ను వెంటబెట్టుకొని, భారతదేశ పరిస్థితిగురించి వైస్రాయికి కలిగిన అభిప్రాయాలు అధికారదత్తతకు ఆయనవేసిన ప్లాన్లు బ్రిటిష్ ప్రభుత్వానికి నివేదించేనిమిత్తం ఇటీవల లండన్ వెళ్లిన లార్డు ఇస్మే ఢిల్లీకి మే 16 వ తేదీన తిరిగివస్తాడని అనుకుంటున్నారు. కేవలము ఒక్క బ్రిటిష్ ఇండియాలోనే ప్రధాన రాజకీయ పక్షాలేకాకుండా, భారత సంస్థానాలుకూడా వచ్చే వారాంతాన న్యూఢిల్లీలో జరుగనున్న సంభాషణలకు ఆహ్వానింపబడి యున్నవి కాబట్టి, రాజప్రతినిధి అధికారదత్తత విషయమై ఆ సమావేశంలో వివేదించనున్న పథకం సవివరమైనదిగానూ సమగ్రమైనదిగానూ, ఉంటుందని ఊహించడమౌతున్నది.

గాంధీ మహాత్ముడుకూడా సమావేశంనాటికి న్యూఢిల్లీ వస్తాడని అనుకుంటున్నారు.

దేశవిభజన తప్పదు
అధికారదత్తతకు వీలుగా రెండుప్రభుత్వాలు

[ఆంధ్రపత్రిక విలేఖరి]

న్యూఢిల్లీ, మే 10 నేను లోగడ సూచించి ఉన్నట్లే కాంగ్రెస్, లీగ్, సిక్కు ప్రతినిధుల రౌండ్‌టేబిల్ సమావేశం వచ్చే శనివారం ఇక్కడి రాజప్రతినిధి భవనంలో జరుగబోతూ ఉంది. గాంధీజీ ఈ సమావేశములో పాల్గొనకపోయినప్పటికీ, కాంగ్రెస్ ప్రతినిధులకూ, వైస్రాయికీ వారి సలహా లభ్యమౌతూనే ఉంటుంది. వీరు మే 16 వ తేదీకి ఢిల్లీ తిరిగి వస్తారని అనుకుంటున్నారు. ఆరోజు కాంగ్రెస్ కార్యవర్గ సమావేశం జరుగు

(6 వ పేజీ చూడుడు)

"ఇబ్బందులతో కూడి ఉన్నప్పటికీ దేశవిభజన జరిగి తీరాలి"

అధికారాన్ని కేంద్రప్రభుత్వానికి వప్పగింత పెట్టరాదని లీగ్ కార్యదర్శి ప్రకటన

పంజాబ్, బెంగాల్ విభజనను ప్రతిఘటిస్తామని హెచ్చరిక

న్యూఢిల్లీ, మే 10: ప్రభుత్వాధికారమును ఇప్పటి కేంద్ర తాత్కాలిక ప్రభుత్వానికి వప్పగింత పెట్టాలని సర్దార్ వల్లభాయ్ పటేల్ గారు చేసినసూచన ముస్లిం లీగ్‌వారు కోరుతూవున్న పాకిస్తాన్‌ను భగ్నంచేయడానికి ఉద్దేశింపబడినదేనని కేంద్ర ప్రభుత్వ ఆర్థికశాఖా సభ్యుడు, ముస్లిం లీగ్ కార్యదర్శి లియాఖత్ అలీఖాన్ గారు అంటున్నారు.

సర్దార్ వల్లభాయ్ పటేల్ గారు నిన్న అమెరికను అసోసియేటెడ్ ప్రెస్ విలేఖరికిచ్చిన 'ఇంటర్‌వ్యూ'లో తెలిపిన విషయాలన్నింటికీ లియాఖత్ అలీఖాన్ గారు సమాధానం ఇచ్చారు. వల్లభాయ్ పటేల్ తో ఇంటర్‌వ్యూచేసిన విలేఖరే నేడు లియాఖత్ అలీఖాన్ గారిని ఇంటర్‌వ్యూ చేశాడు.

"ఎవరు ఎన్నిచెప్పినా ఎన్ని ఇబ్బందులు ఉన్నవన్నా, ముస్లింలీగ్ మాత్రం సర్వాధికార సమన్విత స్వతంత్ర పాకిస్తాన్ నిర్మాణాన్ని గుర్తించే పరిష్కారమునే అంగీకరిస్తుంది. ఇందుకు భిన్నమైన ఎలాంటి పరిష్కారాన్నీ లీగ్ అంగీకరించదు" అని లియాఖత్ అలీఖాన్ గారు బల్లగుద్ది చెప్పారు.

ప్రస్తుత రాజ్యాంగ శాసనాన్ని అనుసరించి కేంద్రప్రభుత్వం ఏర్పడిందనీ, ఇప్పటి ప్రభుత్వానికి మూలమైనట్టి వాటిని సవరిస్తే అధికారం హిందూ కాంగ్రెస్ కరపైపోతుందనీ, అట్టి దత్తతను ముస్లింలీగ్ శాయశక్తులా ప్రతిఘటిస్తాందనీ లియాఖత్ అలీఖాన్ గారు స్పష్టంచేశారు.

ఈకేంద్ర మంత్రివర్గంలో ఏ విషయంలో అయినా వివాదంవస్తే మెజారిటీ అభిప్రాయాన్నిబట్టి నిర్ణయం జరుగుతుందని సర్దార్ పటేల్ గారు కుండబద్దలు కొట్టినట్లు చెప్పారు. ప్రస్తుత మంత్రివర్గంలో పటేల్ గారి పక్షానికే మెజారిటీ ఉన్నదనీ ఉంటుందనీ సంగతి తెల్పకుంటే సర్దార్ పటేల్ గారి మాక్తి ఆంతర్యం బోధపడిపోతుంది. సర్దార్ పటేల్ గారు మంచి బలీయమైన కేంద్ర ప్రభుత్వంకొరకు తహతహలాడిపోతున్నారు. అన్ని రాష్ట్రాల్లోనూ, ముఖ్యంగా పంజాబ్, సరిహద్దు రాష్ట్రాలు, ఇతర ముస్లిం రాష్ట్రాల్లో కాంగ్రెస్ నిరంకుశ ఆయుధానికి పూర్తిగా పనికల్పించడానికి ఆయన పడుతూఉన్న ఆత్రాన్ని కప్పిపుచ్చలేకండా ఉన్నారు. ప్రస్తుత రాజకీయస్థితి చాలా ప్రమాదకరంగా ఉందని పటేల్ గారు అన్నారు. మనం ఎదుర్కొనవలసిన సమస్యలలో ప్రయివేటు సేనల నిర్మాణం శిక్షణ పేర్కొన్నారు. సర్దార్ పటేల్ గారు ఇంత ఆందోళన చెందుతూవున్న పరిస్థితులను తెచ్చిపెట్టింది కాంగ్రెస్, హిందూ, సిక్కు సంఘాలేనని పటేల్ గారికిచెప్ప నవసరంలేదు. ప్రయివేటు సైన్యాన్ని తయారుచేయడం తమకూ సమ్మతంకాదని పటేల్ గారు ప్రకటిస్తున్నారు. కాని వారిపక్షంవారే వారి కార్యక్రమంతో పటేల్ గారి ప్రకటనమును నిరర్థకము చేయుచున్నది.

"సరిహద్దురాష్ట్రంలో పిస్తోళ్లు ఆయుధాలుగా ఒక కొత్త కాంగ్రెస్ సేన ఏర్పడింది. దీనికి నాయకుడు ద్రష్ట పరిహద్దు గాంధి. అహింసలో ఈయనకు గాంధి గారికి ఉన్నంతనమ్మకం ఉందని ప్రతీతి. కాంగ్రెస్ పదఘోషంలో అహింసకు ఏ అర్థంఉందో ఈ కొత్త పరిహద్దుసైన్యం స్పష్టం చేస్తూవుంది" అని లీగ్ కార్యదర్శి అన్నాడు.

6 వ పేజీ చూడుడు

ట్రాన్సు జోర్డాన్ పెట్రోలియం

75 ఏండ్లదాకా ఇరాక్ కంపెనీ వాడుకోడానికి అనుమతి

జెరూసలెం, మే 10 ట్రాన్సుజోర్డాన్ పెట్రోలియంను 75 ఏండ్లుదాకా వాడుకోడానికి, అక్కడ కొత్తపెట్రోలియం బావుల త్రవ్వుకోడానికి, ఇరాక్ పెట్రోలియం డెవులప్‌మెంటు కంపెనీకి కంట్రాక్టుయివ్వబడిందని, యీ కాంట్రాక్టుపత్రంపై యివ్వాళ అర్డుక్ సంతకాలు జరిగాయని యివ్వాళ అధికారరీత్యా తెలుస్తోంది. ఈ కాంట్రాక్టుపత్రంపై చేవ్రాలుపెట్టినవాడు, ట్రాన్సుజోర్డాన్ ప్రధానమంత్రి సమీర్ పాషాఖీ, ఇరాక్ పెట్రోలియంకంపెనీ జనరల్ మేనేజరు జార్జిహారిడ్జ్.

కర్‌కుకునుంచి హైఫానగరాలకు పెట్రోలియం సరఫరాగొట్టాలను నిర్మించింది యీ కంపెనివారే ఈ పెట్రోలియం డెవిలప్‌మెంటు లిమిటెడ్, ఇరాక్ పెట్రోలియం కంపెనీకి అనుబంధసంస్థ ట్రాన్సుజోర్డాన్‌తో నూసెహక్కులకు సంబంధించివ్యవహరించేనిమిత్తం యిది 1938 లో రిజిస్టరైనది. ఈ రెండింటి ప్రధానకార్యాలయాలు లండనులోనే వున్నాయి.

ఇండియా ప్రభుత్వ జీతాల కమిటీ నివేదిక

ఢిల్లీ, మే 10. ఇండియా ప్రభుత్వపు వివిధశాఖల ఉద్యోగస్థుల జీతబత్తెముల మార్పులనుగూర్చి విచారణ చేయుటకై నియమింపబడిన కమిటీయొక్క నివేదిక 16-5-47 తే ఉదయము ప్రకటింపబడును.

స్వతంత్రపాలస్తీనా నిర్మాణం

ఐక్యరాజ్యసమితి ఉపసంఘం విచారించాలని అసఫ్ అలీ ప్రతిపాదన

న్యూయార్క్, మే 10: ఐక్యరాజ్యసమితి రాజకీయ సంఘం ఈ రోజు సమావేశమైనప్పుడు భారత ప్రతినిధి అసఫ్ అలీగారు ఐక్యరాజ్య సమితి ఏర్పాటుచేసే విషయ నిశీలన సంఘం విచారించవలసిన అంశాల్లో స్వతంత్ర పాలస్తీనా నిర్మాణం ఒకటిగా ఉండాలని చెప్పారు. అసిఫ్ అలీగారి ప్రతిపాదనను రష్యా ప్రతినిధి బలపరచారు. ఈ ప్రతిపాదనకు అనుకూలంగా 7 గురు, ప్రతికూలంగా 5 గురు ఉపన్యసించినమీదట ఉభయులకూ సమ్మతంగాఉండే ఒక ప్రతిపాదనను తయారుచేయడానికి ఒక ఉపసంఘాన్ని ఏర్పాటు చేశారు.

పాలస్తీనాసమస్య స్థిరపరిష్కారం సాధ్యం అయ్యేవరకూ ఐక్యరాజ్య సమితి పర్యవేక్షణక్రింద ఒక తాత్కాలిక ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని ఫిలిప్పీను ప్రతినిధి సూచించారు.

రాజకీయ సంఘం తిరిగి సోమవారం సమావేశ మౌతుంది.

అరబ్ ప్రతినిధివాదం

లేక్‌సక్సెస్, మే 10 అరబ్బు హయ్యార్‌కమిటీ ప్రతినిధి హెన్రీ కట్టాన్, "అరబ్బు పాలస్తీనా కేసును"నిన్న సమష్టి రాజ్యసమితి రాజకీయసంఘ సమావేశానికి ప్రతిపాదించాడు. పాలస్తీనాకు అరబ్బుల వలసను వెంటనే నిలుపుచేయాలని, అసలు పాలస్తీనా సమస్యకు మూలకారణం అరబ్బుల వలసేనని కట్టాన్ సమావేశంలో ప్రకటించాడు. అరబ్బుజాతి ఉనికికి, ఈ యూదులవలస ప్రమాదకరంగా ఉందని ఎంతటి ప్రచారాన్ని సాగించినా పాలస్తీనాపట్ల అరబ్బులవైఖరి మారబోదని కట్టాన్, చెల్లడించాడు.

అరబ్బు హయ్యార్‌కమిటీ ప్రతినిధులు, యూదు ఏజెన్సీ ప్రతినిధులు, కలసి సమష్టి రాజ్యసమితి రాజకీయ సంఘానికి హాజరవడం యిదేప్రథమం.

వైస్రాయివద్దకు పంజాబు గవర్నర్

లాహోరు, మే 10 పంజాబు గవర్నరైన సర్ ఎవాను జెంకిన్సుగారు సిమ్లాలో నున్న వైస్రాయిని చూచుటకై నేటిరాత్రి కాల్కా మెయిలుమీద వెళ్లిరి

రాజమండ్రి అగ్నిప్రమాద బాధితులు

మద్రాసు, మే 11 రాజమండ్రి అగ్నిప్రమాదబాధితుల సహాయార్థము మద్రాసు ప్రభుత్వము రు. 10,000/-లు కాంక్షను చేసినట్లు తెలియుచున్నది.

భూఖామందులకూ కౌలుదార్లకూ ఉండవలసిన సంబంధం

కట్టుబడికాలపరిమితిని నిర్ణయిస్తు త్వరలో రాష్ట్రప్రభుత్వ శాసనం

ఆస్తిహక్కుకుభంగంరాకుండా కౌలుదార్లకుప్రత్యేకసౌకర్యం

మద్రాసు మే 11 మద్రాసు ప్రభుత్వము తలపెట్టిన భూమిశిస్తు విధాన సంస్కరణ, రైత్వారీ ప్రాంతంలోని కట్టుబడి పద్ధతినికూడా తొలగించి భూఖామందుకు కాక పాక్షత్తు వ్యవసాయంచేసే వారికే పొలముపై హక్కు సంక్రమింపజేయ నున్నదనే అభిప్రాయం ప్రజలలో వ్యాపించింది అభయంతో అనేకులు పొలములు కట్టుబడికివ్వకుండా నిలుపదలచేసి, తమ పొలం యెక్కడెక్కడ ఉన్నా సొంత వ్యవసాయం చేసికొనడానికే యేర్పాట్లు చేసికొన ప్రారంభించారు. కాని ప్రస్తుతం ప్రభుత్వం రైత్వారీప్రాంతమందు అలాంటి తీవ్రసంస్కరణ ప్రవేశపెట్టదలచలేదని తెలియుచున్నది. అనేక ప్రాంతములలో భూఖామందులు అతి కఠినమైన మరతులకి పొలం కట్టుబడి కివ్వటమేగాక, అదికూడా ఒక సంవత్సరానికిచ్చి మరుసంవత్సరం కౌలుదారుని మార్చుటం జరగుతూ వచ్చి అసలు సాగుచేసే అతనికి బహు నష్టము కలుగుతు ఉన్నది. అందువల్ల అలాంటిది జరుగకుండా ఉండగలందులకు గాను, న్యాయమైన కట్టుబడిని నిర్ణయించి భూఖామందు కౌలుదారని అయిదు సంవత్సరములవరకు మార్చకుండాచేయు చట్టమునే ప్రభుత్వము చేయనున్నదని విశ్వసనీయ వర్గములద్వారా తెలియుచున్నది.

అంతర్జాతీయ సులభాంగ్లభాష

జార్జి బెర్నార్డుషా విజ్ఞప్తి

లండను, మే 10. జార్జి బెర్నార్డుషా గారు నేడు వెల్లడిచేసిన ఒక బహిరంగ విజ్ఞప్తిలో యిలా తెలియజేశారట.

ఇంగ్లీషుమాటల వర్ణక్రమములో ధ్వనిపని అక్షరాలను తీసివేసి ఉచ్చారణ కనబడిన వర్ణక్రమముతోనే మాటలను వ్రాయుచుండవలెను. ఈ రీతిగా సంస్కరింపబడిన ఆంగ్లభాష అంతర్జాతీయ భాషగా నుండగలదు. దీనికి పిగిన్, ఇంగ్లీషు భాష యని నామకరణము చేయడమైనది. ఇటువంటి ధ్వన్యక్షరభాషను వ్రాసియెడల ఏ గ్రంథకర్తయైనను 5 రోజులలో వ్రాయగల్గిన గ్రంథమును 4 రోజులలోనే వ్రాయగలడు

బెర్నార్డుషాగారి విజ్ఞప్తి బ్రిటిష్ పార్లమెంటుయొక్క ప్రభువులసభలోని మెంబర్లకును కామన్సు సభలోని మెంబర్లకును, అయిర్లాండులోని శాసనసభ్యులకును పంపబడెను.

మెడగాస్కార్ ప్రజాఉద్యమంపై ఫ్రెంచిప్రభుత్వ నిషేధం

తిరుగుబాటుకు కారణమనే సాకుతో చట్టవిరుద్ధ సంస్థఅని ప్రభుత్వ ప్రకటన

ప్యారిస్, మే 10: 'మాల్గాసీ పునరుజ్జీవన ప్రజాస్వామికోద్యమం (మెడగాస్కార్ ప్రజల రాజకీయసంస్థ) చట్ట విరుద్ధమైనదని నేను ఫ్రెంచిప్రభుత్వం ప్రకటించింది. మార్చి 29 వ తేదీన ప్రజ్వలించిన ప్రభుత్వ వ్యతిరేక తిరుగుబాటుకు యీ సంస్థయే బాధ్యత వహించిందనే సాకుచెబుతూ, దీనిని చట్టవిరుద్ధమైన సంస్థగా ప్రభుత్వం ప్రకటించింది.

మెడగాస్కరు తిరుగుబాటుకు కారణమైన వారిపైనా దానిని వదిలిన వారిపైనా ప్రభుత్వం శిక్షణచర్యలు తీసుకోవాలని శిఫార్సుచేస్తూ ప్రభుత్వ ప్రతిపాదనను పెద్ద మెజారిటీతో నిన్న ఫ్రెంచి నేషనల్ ఎసెంబ్లీ ఆమోదించినదానికి, నేటి ప్రభుత్వప్రకటన తొలి ఫలితమని మనం భావించవచ్చు.

ముగ్గురు మెడగాస్కార్ ప్రజాప్రతినిధులు, యిరవుగు సలహాదార్లు, యింతవరకు అనభవిస్తున్న పార్లమెంటరీ హక్కులకు గూడా రద్దుచేసేనా వచ్చేవారం ఫ్రెంచి నేషనల్ ఎసెంబ్లీ తీర్మానించవచ్చని అనుకొంటున్నారు. యీ ఐదుగురిలో నలుగురిని యిప్పటికే ఫ్రెంచిప్రభుత్వం అరెస్టు చేసి ఉంచింది. పోనే ఐదవవాడైన రాసీటా యింకా ప్యారిస్‌లోనే ఉన్నాడు. గతవారం మెడగాస్కార్ సమస్యపై చర్చ జరిగిన సందర్భంలో ఫ్రెంచి నేషనల్ ఎసెంబ్లీలో యీయన మాట్లాడుతుండగా, యీయనను "హంతకుడు" అని విరిధ ఫ్రెంచి ప్రతినిధులు పిలిచారు. రాసీటాను అరెస్టుచేయడానికై ప్రభుత్వం యిచ్చిన వారంట్లు జారీచేసింది కాని యీ ప్రతినిధుల పార్లమెంటరీ హక్కులపై ఎసెంబ్లీయేతో ఒక తీర్పు యిచ్చేటంత రసు రాసీటాను ప్రభుత్వం అరెస్టుచేయకపోవచ్చు. కాని నిన్న ప్రభుత్వవిధానంపట్ల విశ్వాసాన్ని వెలిబుచ్చుకూ ఎసెంబ్లీ వోటు

(2 వ పేజీ చూడుడు)

ఒరిజినల్ యాళిమార్క్ వజ్రములు
REGISTERED TRADE MARK
గంగోసు వజ్రములలో అర్జునా వజ్రములు & యాళిస్టార్ దొరుకును.
చెలువారు: కు. దేగనాకదాసు టి ఒక్కశర్మావు & వగ్గలవర్తులు.
పైన చిరునామా లేదు తెలియజేయగలరు

దేశంలో క్లిష్ట ఆహారపరిస్థితి

డా॥ రాజేంద్రప్రసాద్ సింహావలోకనము

బెంగుళూరు, మే 10 భారతదేశములో గోధుమపంట నష్టమగుటవల్లను, విదేశములనుండి రావలసిన ఆహారధాన్యములు రాకపోవుటవల్లను భారతదేశము క్లిష్ట ఆహారపరిస్థితుల నెదుర్కొనుచున్నదని తాత్కాలిక ప్రభుత్వ ఆహారశాఖ సభ్యుడు డా॥ రాజేంద్రప్రసాదుగారు పత్రికాప్రతినిధులతో సభలో ప్రసంగించుచు చెప్పిరి.

ఈ క్రింది విషయములను ఆయన వెల్లడించెను. ఈ సంవత్సర ప్రథమార్ధభాగమునకు భారతదేశమునకు ప్రత్యేకింపబడిన నాల్గులక్షలటన్నుల బియ్యములో ఒకలక్ష ఎనుబదిరెండువేల టన్నులు మాత్రమే యింతవరకు చేరినవి. మే, జూన్ మాసములలో యింకా ఒక లక్ష టన్నులబియ్యము అందునని ప్రభుత్వము వారు ఆశించుచున్నారు. అప్పటికి లోటు 1,20,000 టన్నులుగా నుండును.

ఈసంవత్సరాద్వితీయార్ధ భాగమునకు భారతదేశమునకు బియ్యమేమియు ప్రత్యేకింపబడలేదని వాషింగ్టన్ నుండి వచ్చిన వార్తకు ఆయన ఆదుర్దా వెలిబుచ్చి భారతదేశమునకు యెక్కువ బియ్యము దిగుమతి చేయవలెనని భారత ప్రతినిధిగా వించిన విజ్ఞప్తి ఫలించినట్లు లేదని చెప్పెను.

తెగుళ్లవల్ల భారతదేశపు గోధుమపంట దాదాపు 20 లక్షల టన్నులు నష్టమయ్యెనని ఆయనచెప్పుచు గత సంవత్సరము ఆహారదుస్థితి యేర్పడునని ముందుగానే తెలిసియుండ ఈసంవత్సరము అటు తెలియలేదనెను. ఎందుకల్లననగా, మొదట మొదట పైర్లుఏపుగా పెరిగెను. కోతకువచ్చుకాలమున అనావృష్టమయ్యెను. దుస్థితి యేర్పడునని ఆఖరువరకు తెలియలేదు. జులై నుండి నవంబర్ వరకు బహు కష్టకాలముగా నుండునని ఆయన చెప్పెను. ప్రభుత్వము వారనుకొన్నంత హెచ్చుగాధాన్యము దిగుమతి అగుటలేదు బర్మానుండి వాల్గులక్షలటన్నులబియ్యమువచ్చునని అనుకొనియుండిరి. కాని అంతరాదనితాను భయమొందుచుండెనని డా॥ రాజేంద్రప్రసాద్ గారనిరి. గతసంవత్సరము గోధుమలు దేశములోనికి విస్తారముగావచ్చెను కాని ఈసంవత్సరము ఆర్జెంటైనానుండి గోధుమలురాలేదు. గోధుమలపరిస్థితి అనిశ్చితముగా నున్నది. రాబోవు సంవత్సరములో ఇండియా యెంతగోధుమ కొనవలెనో తెలిసికొనుటకు భారతదేశము అంతర్జాతీయ ఆహార సభకు ప్రతినిధిని చంపెను. కాని ఆసభ విఫలమయ్యెనేను ప్రజలకు భీతికొల్పదలచుటలేదు. స్థితిగతులు బాగా తెలిసియుండుట అవసరము' అని ఆయనచెప్పెను.

డా॥ ప్రసాద్‌గారు ప్రజాప్రతినిధి పరిషత్తువిషయమై ప్రస్తావించుచు కొన్ని సంస్థానములదివరకే ప్రజాప్రతినిధి పరిషత్తులో చేరినవి చెప్పెను. మైసూరుగూడ చేరెనని ఆశించెను ఇతరసంస్థానములకు ఆదర్శప్రాయమగు రాజ్యాంగ విధానము మైసూరులో యేర్పడుగాకయని ఆయన కోరెను. ఏ భాగమును కాంగ్రెసు బలవంతపరుపదని చెప్పెను. డా॥ ప్రసాదుగారు పంజాబు, బెంగాలు విభజనవిషయమై ప్రస్తావించుచు ముస్లిమ్ మెజారిటీ ప్రాంతములు పాకిస్థానులో చేరవలెనని జిన్నాకోరిన యెడల హిందూ మెజారిటీప్రాంతములను పాకిస్థానునుండి మినహాయింపవలెననికోరు హక్కు హిందువులకున్నదనిని. 'లండన్ నుండి లార్డు ఇస్మే తిరిగి వచ్చుటకు పేచియున్నాము ఆయనవచ్చిన తరువాత రాజప్రతినిధి ప్రకటనగావించునని ఆశింపబడుచున్నది' అని డా॥ రాజేంద్రప్రసాద్ గారనిరి. అ. ప్రె.

బ్రిటిష్‌సామ్రాజ్యరక్షణ

లార్డ్ హామిల్టన్‌తో రడాల్ఫ్ హెస్ సంభాషణ

హిట్లర్ శాంతి ప్రతిపాదల వైనం

వాషింగ్టన్, మే 10 యూరపు జర్మని సంపూర్ణాధిపత్యాన్ని గనుక బ్రిటన్ అంగీకరిస్తే బ్రిటిష్ సామ్రాజ్య భాగాలను కాపాడుకొనదగుకాపాడతామని హిట్లర్ తరపున బ్రిటన్‌కు హెస్ హామీ ఇచ్చినట్లు ఇప్పుడు తెలుస్తున్నది ఆరేళ్ల క్రితం హిట్లర్ దూతగా హెస్ బ్రిటన్‌పోయి అక్కడ లార్డు హామిల్టన్‌తో ఈ విషయాలు చర్చించాడు వారి సంభాషణల వివరం ఇప్పుడు ప్రకటింపబడింది.

జర్మనీకి అమెరికాపై ఎలాంటి ఆపేక్షలూ లేవనీ, హిట్లర్‌కు కావాల్సిందల్లా యూరపేనని హెస్ స్పష్టం చేశాడు బ్రిటన్‌గాని జర్మనీతో రాజీచేసుకొంటే అమెరికాకొనండి పడుచుదని బ్రిటిషు సామ్రాజ్య భాగాలను పొందాలని అమెరికా ఎదురుచూస్తున్నదని హెస్ చెప్పాడు.

అమృతసర్‌లో మతకల్లోలం

ఆయుధాల కొరకు పోలీసుల సోదా

కలకత్తాలో 200 మంది అరెస్టు

అమృతసరు, మే 10 డిప్యూటీ యింస్పెక్టర్ జనరల్ హమిల్టన్ హార్డింగ్, పోలీసు సూపరింటెండెంటు యల్ వి డీన్, పోలీసు డిప్యూటి సూపరింటెండెంటు సర్దార్ నౌరంగ సింగు పోలీసు సహాయముతోనూ మిలటరి సహాయముతోనూ నవకోట అబాడీల్లోనున్న వాడిగంజ్ ప్రాంతముఅంతా సోదాచూచినారు రెండుగంటల సేపటిలో యావత్తు ఇండ్లనూ సోదాచూచివేసినారు ఏకాసులనూ, ఈటెలనూ, లాఠీలనూ మొదలయిన ఆయుధాలను అనేకము పట్టుకొన్నారు. ఇంకా అంతె తెలియలేదు కాని చాలమందిని అరెస్టుచేసినారు పోలీసువారు విచారణచే సేటందుకు షుమారు యాభైమందిని మధ్యాహ్నము ఒంటిగంట దాకా నిర్బంధములో ఉంచినారు.

వాల్గులోజులు సెలవు మీద పోయిన అమృతసర్ జిల్లా మేజస్ట్రీటు ఫ్రేజరు తిరిగి వచ్చినవెంటనే వయస్కుడు ఒకటికి ఇరవైరూపాయల చొప్పున సమష్టి జుల్మానా ఆ ప్రాంతములో నివసిస్తున్న అందరి మీదనూ విధించినాడు. చనిపోయినవారి తాలూకు జీవించిఉన్న వారసులకు కాంపెన్‌షేషన్ యిచ్చేటందుకు పంజాబు ప్రభుత్వము శాసనము 34 సెక్షన్ ప్రకారము యీ జుల్మానావిధించినాడు. సమష్టి జుల్మానా మొత్తము తెలియదు. కాని యీ ప్రాంతములో రెండువేలమంది నివసిస్తూ ఉన్నారు. ముస్లిం మేజస్ట్రీటు పెద్ద పోలీసు బలగముతో ఈ జుల్మానాలు వసూలుచేస్తున్నారు. బహుశః ఈ సాయంత్రానికి వీరు జుల్మానా మొత్తముఅంతా వసూలుచేయవచ్చును. సమష్టి జుల్మానా విధించే ప్రతిపాదనను పంజాబు ప్రభుత్వమువారికి అందచేసినట్లు తెలుస్తూఉంది.

నగరపు కొత్వాలీలో ఇప్పుడు సీనియర్ అధికారులు అందరున్నూ ఉన్నారు మధ్యాహ్నము అయిన తరువాత మళ్లీ పదఘటనలు ఏమీ జరగలేదు. సాయంత్రము నాల్గుగంటలప్పుడు నగరము అంతా ప్రశాంతముగా ఉందని మేజస్ట్రీటు చెప్పినాడు. ఉదయము తొమ్మిది గంటలనుంచి మధ్యాహ్నము పన్నెండు గంటలవరకున్నూ కర్ఫ్యూను లేకుండా సడలించినారు ఆదివారానికి మాత్రము ఈ విధముగా చేసినారు. ఆతరువాత సోమవారము ఉదయము ఆరుగంటలవరకున్నూ కర్ఫ్యూను అమలులో ఉంచుతారు.

ఇంతవరకూ కనీవినీ ఎరగని మారణహోమము

అమృతసర్, మే 10: (నిన్నటిపత్రికలో ప్రకటించిన దానివివరాలు)

ఈరోజు ఉదయము ఏడుగంటలకు అనగా కర్ఫ్యూనియమము తొలగిపోగానే ఒక చిన్నబడ్డి ఖననానికి అంత్యక్రియలు చేయడానికోసము కట్రా షేర్ సింగ్ ఇలాకా కచకంబ్‌వాల్ గ్రామము తాలూకువారు పదిమంది ఒక స్త్రీతోసహా బయటికి వెళ్లినారు. వాండు వెళ్లినపని పూర్తి చేసుకొని తిరిగివస్తూఉండగా దారిలో ఈద్‌గా సమీపములో రైమ్‌గండ్ అబాడీ ప్రాంతములో రెండువందలమంది గుండసులు ఆయుధాలతో వాండ్లను అటకాయించినారు. చిత్రహింస చేసినారు. ఈద్‌గా గోడకు వాళ్ళను సమూలముగా విసరికొట్టినారు. ఈద్‌గాగోడ అంతా నెత్తురు మరకలు అయిపోయింది అంతటితో ఆకళే బరాలను ఈద్‌గాగోడకు ఎదురుగుండా ఉన్న ఖాళీస్థలములో పోసుపేసి పెట్రోలు పోసి నిప్పుముట్టించినారు. ఆ గల్లంతులో ఆ చనిపోయినవారి తాలూకు ఇద్దరు అనుచులున్నూ ఒక స్త్రీయున్నూ ఎట్లాగో తప్పించుకొనివారిపోయి వచ్చి ప్రాణరక్షణము కోసము ఒక గుంపులో చేరిపోయినారు. ఆ మటలుచూచి ఒక పోలీసుఅధికారి అక్కడికి వెళ్ళినాడు. ఆ మంటలను ఆర్పడానికి ఇంకా కొంతమంది పోలీసులున్నూ అక్కడికి వెంటనే పరుగెత్తినారు. తగులబడిపోతున్న వినుకళే బారాలనూ మంటలలోనుంచి పోలీసువారు ఇవతలకు లాగకలిగినారు. కాని ఆ కళే బారాలు మంటలకు చిట్టెముకట్టి రూపు మారిపోయిఉన్నవి.

ఈ సందర్భములో ఒక పోలీసు అధికారి "ఇంత ఘోరచిత్రవధము ఇంతటి నేరాన్ని నా జన్మలో నేను ఎన్నడూ చూడలేదు" అని చెప్పినాడు

సర్దార్ ఇషార్‌సింగుకు ప్రమాదం తప్పెను

అమృతసర్, మే 10 అమృతసరులో యీ రోజున ఇంకా రెండుచోట్లబాంబులతో పాడిచిచంపినారు నిన్నటినుంచి ఈ రోజువరకున్నూ పన్నెండుమంది చనిపోయినారు. మరి పన్నెండుమంది కి గాయాలు అయినవి. ఇరవై నాలుగుగంటల కర్ఫ్యూఅమలులో ఉంది. రాత్రి పదిగంటలప్పుడు పోలీసు డిప్యూటిసూపరింటెండెంటు కిందటి పన్నెండుగంటలలోనూ అమృతసరులో ఏ సంఘటనలూ లేవని చెప్పినాడు.

రాత్రితొమ్మిదిగంటలప్పుడు ఒకకాన్‌స్టేబుల్ గొంతుమీద బాకుపోట్లతో ఉన్నవాణ్ణి అమృతసర్ సివిల్ ఆస్పత్రిలో చేర్చినారు పోలీసును అమృతసర్ జిల్లా భాగ్వానాఅనే గ్రామమునుంచి తీసుకొని వచ్చినారు. ఆతడు ప్రమాదావస్థలో ఉన్నాడు.

అమృతసర్ స్వర్ణదేవాలయ సంఘాధ్యక్షుడు సర్దార్ ఇషార్‌సింగ్ మఝుయిల్ అనే ఆయన ఈరోజు మధ్యాహ్నం జీప్ కారులో ఝుబల్ గ్రామము వెళుతూ ఉండగా సాయుధులయిన గుండసుల మూక ఆయనను అటకాయించినట్టు వర్తమానము వచ్చింది. ఇక్కడికి మూడుమయిళ్లదూరములోఉన్న భక్తవాలా గైల్వేస్టేషన్ ప్రాంతములో రైలుగేటువద్ద గుండసులు జీప్ కారును పోనీయకుండా ఎదురువచ్చినారు. అవచ్చినవారిలో ఇనపటోపిపెట్టుకొన్నవాడు ఒకడుఉన్నాడు. ఈటెలతో జీప్ కారును దుంధసులు అటకాయించిపోయినారు. కారు డ్రైవరు చాకచక్యముతో వెంటనే కొంతమేరము కారును వెనుకకు తోలినాడు. అక్కడినుంచి గబుక్కున కారును వెనకకుతిప్పి అమృతసరుకు కారును తోలుకొని వచ్చినాడు.

కలకత్తా హవురానగర పరిస్థితులు

294 మంది అరెస్టు

కలకత్తా, మే 10 కలకత్తా హవురా నగర స్థితిగతులను గురించి బెంగాలు ప్రభుత్వమువారు రాత్రి తొమ్మిదిగంటలన్నరకు ఈ విధముగా ప్రకటనము చేసినారు.

ఈరోజున నగరములో సంఘటనలు ఏమీలేవు. అంతటా పోలీసు పహరా ఉంది. కొన్నిప్రదేశాలలో కర్ఫ్యూను గట్టిగా అమలుపరిచినారు. కిందటి రాత్రి రెండు సంఘటనలు అయినవి. ఒకటి దెబ్బలాటకేసు, పోలీసులు బరసారి బారుచేసి తుపాకులు కాల్చినారు. రాత్రి ఒంటిగంట అయిన తరువాత దోపిడీ మరొక ప్రాంతములో జరిగింది. ఆ సందర్భములో ఎనిమిదిమందిని అరెస్టు చేసినారు. కిందటి ఇరవైనాల్గు గంటలలోనూ 273 మందిని అరెస్టు చేయడము అయింది.

హవురానుంచి యింతవరకూ వచ్చిన వర్తమానాలనుపట్టి బాంబులు విసరడమూ, తుపాకులు ప్రేల్చడముతోసహా అరుసంఘటనలు సంప్రాప్తము అయినవి. అయిదుగురికి గాయాలు అయినవి. పోలీసులు భారీయెత్తున ఇండ్లు సోదాచూచినారు. రెండు నాటుతుపాకులనూ మూడు నాటుబాంబులనూ ఇంకా కొంత మందుసుడు సామానూ కత్తులు బాకులు ఈటెలు మొదలైన ఆయుధాలనూ పట్టుకొన్నారు. ఈసోదా చూచిన సందర్భములోనూ పగటివేళ ప్రాప్తించిన సంఘటనలలోనూ కలిసి ఇరవై ఒక్కమందిని అరెస్టుచేసినారు.

సరిహద్దురాష్ట్ర పరిస్థితులు

పెషావరులో స్త్రీల ఊరేగింపు

పెషావరు, మే 10 టంకుపట్టణములో ఒకదేవతామందిరాన్ని తగలబెట్టడము తప్ప రాష్ట్రముఅంతా నిన్నటిదినము ప్రశాంతముగాఉంది. ఇటీవల జరిగిన అల్లరులకు ధేరాఇస్మాయిల్‌ఖాన్ జిల్లా ఇలాకా టక్వాగ్రామము కొపురస్తులమీద 2500 రూపాయలు సమష్టిజుల్మానా విధించినారు.

ఈ రోజున పెషావరు నగరములో మొగవాండ్లు ఊరేగింపు ఒకటిన్నీ ఆడవాండ్లు ఊరేగింపుఒకటిన్నీ సాగింది. ఆడవాండ్లు కాబూలీగేటు పోలీసుస్టేషన్‌లో ప్రవేశించి లీసుపండాను ఎత్తినారు. ఉపన్యాసాలు చేసినారు.

మెడగాస్కర్ ప్రజా ఉద్యమం

(1-వ పేజీ తరువాయి)

చేయడం; తత్ఫలితంగా మెడగాస్కర్ ప్రజా ఉద్యమాన్ని చిట్టాగిరద్దుని ప్రకటిస్తూ దాన్ని విచ్ఛిన్నం చేయడానికి ప్రభుత్వం సంకల్పించడం; వీటిని బట్టి చూస్తే, మెడగాస్కర్ ప్రతినిధుల పార్లమెంటరీ హక్కులను రద్దుపర్చడానికి సుముఖత తెలుపుతూ ఫ్రెంచినేషనల్ ఎసెంబ్లీ తీర్మానిస్తుందనడంలో లేశమాత్రము సందేహించ నవసరంలేదు.

ఇప్పుడు ఫ్రెంచి ప్రభుత్వ నిర్బంధంలో ఉన్న విదురులలో, రాబామనాంజారా అనే ఆయన యీ తిరుగుబాటుకు రహోహంగే, రాసీటాలదే పూర్తిగా బాధ్యత అని తనను విచారించే మేజిస్ట్రీటుకు వాంగ్మూలమిచ్చినట్ట.

పశ్చిమ మధ్యభారత సంస్థానాల ఉపసంఘం

జూన్ ఆరంభములో తిరిగి సమావేశము

బొంబాయి, మే 10 పశ్చిమ భారత, గుజరాత్, రాజపుటానా, మధ్య భారత సంస్థానాలవారు తలపెట్టిన కాన్‌ఫెడరేషన్ రాజ్యాంగవిధాన ముసాయిదాను పరిశీలించేటందుకు నిన్నటి దినము నియమించిన ఉపసంఘమువారు ఈ రోజు మధ్యాహ్నము యిక్కడ నవానగరు జాం సాహెబు అధ్యక్షతను సమావేశము అయినారు. ఉపసంఘసభ్యులు పదహారు మందిన్నీ హాజరు అయినారు. ఆయా సంస్థానాధీశులు సమావేశము రెండురోజులలోనూ హెచ్చరించిన అన్నిఅంశాలనూ ఈ సమావేశము వారు పర్యాలోచనము చేసినారు. ఈ ఉపసంఘ సమావేశము తిరిగి జూన్ మాసము మొదటివారములో నవానగరములో సమావేశము కావడానికి ఈ రోజున వాయిదా వేసినారు.

కథియవార్ ప్రజామండల్

బొంబాయి, మే 10 పశ్చిమ భారత దేశ సంస్థానాల కాన్‌ఫెడరేషన్ అధ్యక్షుడు నవానగర్ జాం సాహెబు న్యూఢిల్లీలో సర్దార్ వల్లభభాయిని సంప్రదించడానికి వెళ్లుతున్నాడనితెలిసి కథియవార్ ప్రజామండల్ కార్యదర్శి సర్దార్ వల్లభభాయికన్నీ పండిత జవాహర్‌లాల్ నెహ్రూకున్నూ కథియవారు ప్రజలు కాన్‌ఫెడరేషన్ విధానాన్ని అంగీకరించడములేదని ఒక టెలిగ్రాము ఇచ్చినాడు. ఆ తంతి వార్తలో కాన్‌ఫెడరేషన్ కథియవార్ ప్రజాభిప్రాయ విరుద్ధములనిన్నీ కథియవార్ సంస్థానాలు అన్నీ ఒక యూనిట్‌గా ప్రజలకు సర్వాధికారాలు యిస్తూ ఏర్పడవలెననీ ఉంది.

మైసూరు సంస్థానం

రాజ్యాంగ పరిషత్తులో చేరుతుంది

డాక్టరు రాజేంద్రప్రసాద్ నమ్మకము

బెంగుళూరు, మే 10 మీ సంస్థానము రాజ్యాంగపరిషత్తులో చేరుతుందనీ, బ్రిటిషు భారతదేశానికిన్నీ భారతదేశ సంస్థానాలకున్నూ అనుగుణమయిన రాజ్యాంగవిధానము తయారుచేయడములో తోడుపడుతుందనీ, నేను నమ్ముతూ ఉన్నాను" అని డాక్టరు రాజేంద్రప్రసాద్ యీ రోజున యిక్కడ కాంగ్రెసు కార్యాలయములో మైసూరు కాంగ్రెసు ప్రచారకులను ఉద్దేశించి ఉపన్యసిస్తూ చెప్పినాడు. ఈ సందర్భములో ఆయన ఇంకా ఈ విధముగా చెప్పినాడు.

"మీ సంస్థానము చాలా అభివృద్ధి అయింది. అనేక విషయములలో లక్ష్యప్రాయముగా ఉంటూఉంది. మీ మైసూరు రాజ్యాన్ని సమర్థులూ, ప్రజ్ఞావంతులూ అయిన మంత్రులు నడుపుతున్నారు. రాజ్యాంగ పరిషత్తులో మీ సంస్థానము నాయకత్వము వహించి ఇతర సంస్థానాలన్నీ అనుసరించ యోగ్యములయిన ఆదర్శప్రాయము అయిన రాజ్యాంగ విధానాన్ని కుదురుస్తుందని నేను ఆశపడుతున్నాను." ఈ విధముగా చెప్పి డాక్టరు రాజేంద్రప్రసాద్ ఉపన్యాసము ముగిస్తూ యీ విధముగా చెప్పినాడు. "ప్రజాభిప్రాయాన్ని అమలు పరచకపోయేట్లయితే జరగవలసింది జరిగితీరుతుంది. అటువంటి పనికి ప్రజలు పూనుకోకుండా సంస్థానము వారు చేస్తారని నమ్ముదాము"

కాశీ సంస్థానము

ప్రజారాజ్యము కావలెను

కాశీ, మే 9: రాజ్యాంగ పరిషత్తులో కాంగ్రెసు పార్టి సభ్యుడు పండిత కమలపతిత్రిపాఠి అధ్యక్షతను గోపిగంజ్‌లో ఒక రాజకీయసభ జరిగింది కాశీ సంస్థానములో ప్రజారాజ్యము ఏర్పడవలెనని కోరినారు. ప్రజా రాజ్యాన్ని ఏర్పాటు చేయకపోయేట్లయితే ప్రజా ఉద్యమాన్ని సాగించవలెనని తీర్మానించినారు. భారతదేశము సంయుక్తముగా ఉండవలెనని మరి ఒక తీర్మానము యీ సభవారు చేసినారు.

డా॥ రాధాకుముద ముఖర్జీ

చెన్నపురి, మే 11: భూపాలరాష్ట్ర సమితి అధ్యక్షులు డా॥ రాధాకుముదముఖర్జీ నేడుపయం కలకత్తానుంచి మెయిలులో చెన్నపురివచ్చిరి వారికి స్టేషను వద్ద త్రివర్ణములున్నాటి దాదాదరరావు, శ్రీ జి. వి. సుబ్బారావుమొదలైనవారు స్వాగతమిచ్చిరి డా॥ ముఖర్జీ శ్రీ దాదాదరరావుగారియింట బసచేయుచున్నారు.

పరిష్యా ప్రభుత్వంపై అజర్బైయిజాన్ దండయాత్ర

ఉత్తర పరిష్యా కొండలో యల్లో సమధిక సన్నాహాలు

టెహరాన్, మే 10. అజర్బైయిజాన్ పతనానంతరం పలాయనమైన 15 మంది అజర్బైయిజాన్ విప్లవ సైనికులు, యీ వేసవిలో పరిష్యాప్రభుత్వంపై దండయాత్ర సాగించడానికి ఉత్తర పరిష్యాలోని పర్వత ప్రాంతాలలో సమధికంగా సన్నాహాలు చేస్తున్నట్లు విశ్వసనీయమైన వర్గాలద్వారా తెలుస్తోంది.

ఉత్తర పరిష్యాలో మూడు మాసాల పాటు పర్యటించివచ్చిన ఒక పెద్ద మనిషి యిలా చెప్పాడు.

"పిసావరీ తిరుగుబాటు సైన్యానికి చెందిన సాయుధ సైనికదళాలు ఉత్తర పరిష్యాలో, అక్కడక్కడా గ్రామాల్లోనూ, రుమియాసరస్సుకు ఉత్తరంగానూ, ఆస్ట్రా ప్రాంతంలోను కొండలోయల్లోను సమీకరించబడి ఉండడం నేను చూచాను. పరిష్యా ప్రభుత్వంపై యేతుణానైనా తాము దాడిచేయవచ్చని వారు నాకు తెలియజేశారు. ఈ వేసవిలోనే తాము దాడి చేయ సంకల్పించినట్లు గ్రీసులో తిరుగుబాటుదారులు యేవిధంగా యుద్ధం చేస్తున్నారో అలాగే తాము యుద్ధంచేయడానికి ప్లానులు తయారు చేసినట్లు, వర్గనాయకుడు నాకు చెప్పాడు. ఈతిరుగుబాటు సైన్యాలు రష్యా సరిహద్దు నుంచి దానివెంబడే సాగుతాయని, గత డిసెంబర్ మాసంలో అజర్బయిజాన్‌లో పిసావరీ ప్రభుత్వం పతనమైన తర్వాత పారిపోయిన సైనికోద్యోగులే వీటిని సమీకరించి నడుపుతున్నారని యీ వర్గనాయకుడు తెలియజేశాడు. అజర్బైయిజాన్ విప్లవసందర్భంలో మొత్తం 800 మంది ఉద్యోగులు, 4000 మంది తిరుగుబాటు సైనికులు నిహతులవడంగాని, పట్టుబడడంగాని జరిగింది. ఈవిప్లవంలో మొత్తం 24 వేల మంది సైనికులు పాల్గొన్నారు. పరిష్యా ఉత్తర సరిహద్దుగుండా వచ్చి అనేక మంది తిరుగుబాటు సైన్యంలో పాల్గొంటున్నారు. తిరుగుబాటుసైన్యం నానాటికి అభివృద్ధి యౌతూంది"

బ్రిటిష్ విధానం

లండన్ విద్యార్థి సంఘంలో చర్చ

రెజినాల్డ్ సోరెన్సన్ ఉపన్యాసం

లండన్, మే 9: "భారతదేశంయెడ బ్రిటిషుప్రభుత్వం అనుసరిస్తున్న విధానం శోచనీయమన్న" ఒక్క తీర్మానమీద నేడు లండన్ విశ్వవిద్యాలయ విద్యార్థి సంఘం ఎదుట చర్చ జరిగింది; తీర్మానానికి వ్యతిరేకంగా సభలో అత్యధిక సంఖ్యాకులు వోటుచేసినందున తీర్మానం వీగిపోయింది కన్సర్వేటివ్ సభ్యుడైన రెజినాల్డ్‌సోరెన్సన్ చర్చలో పాల్గొన్నారు. బ్రిటిషు ఉపసంహరణకు తేదీ నిర్ణయించడం యావత్ప్రపంచానికి విపత్కరంగా పరిణమించగలదనీ, భారతదేశంలో మనకున్న విధి బాధ్యతలను నిర్వహించలేమని మని అసమర్థతను చాటుకోడానికిడి తుల్యమనీ, తీర్మానాన్ని బలపరుస్తూ పావెల్ మాట్లాడాడు.

తీర్మానాన్ని ప్రతిఘటిస్తూ సోరెన్సన్, ఇలా ఉపన్యసించాడు:

నేను ప్రస్తుత బ్రిటిష్‌ప్రభుత్వ విధానాన్ని మనస్ఫూర్తిగా ఆమోదిస్తున్నాను ఎట్టకేలకు భారతీయులకు మన చిత్తశుద్ధిమీద నమ్మకంకలిగింది. కాంగ్రెసు ముస్లిం లీగులకు సమాధానం కుదర్చడానికి బ్రిటిషు ప్రభుత్వం శాయశక్తులా కృషిచేసింది. దీని ఎవరూ కాదనలేరు. భారతీయులకు బాధ్యత అప్పగించివేయడంవల్ల తాత్కాలికంగా రక్తపాతమూ అరాజకమూ సంభవించవచ్చును. కాని యూరపులో ఇంత కాలమూ జరగుతున్నది ఏమిటి? భారతదేశం ఇంతకంటె తీసికట్టు అవుతుందని నేను అనుకోను. ప్రపంచచరిత్రలో కల్లా ఉన్నత పురుషుడైన గాంధీమహాత్ముడు శాంతియుతంగా సమస్యాపరిష్కారం జరగాలని ప్రయత్నిస్తున్నాడు. కాని దురదృష్టవశాత్తు సమాధానం కుదరక విక్ష్యభారతదేశం అసంభవమైనట్లయితే, అధికారాన్ని విభక్త భారతదేశానికే అప్పగింతపెట్టవలసిఉంటుంది.

అసిస్టెంటు ప్రాసిక్యూటర్ల నియామకం

చెన్నపురి, మే 10 చెన్నపురిలో అసిస్టెంటు క్రాన్ ప్రాసిక్యూటర్లను రాష్ట్రంలో అసిస్టెంటు పబ్లిక్ ప్రాసిక్యూటర్లను నియమించు అధికారమును పోలీసు కమీషనరు, జిల్లా మేజస్ట్రీటులను ఇండియా ప్రభుత్వం చేశాన్నది. ఈఆఫీసర్ల ఉద్యోగాలవిషయం ఇకనుంచి పూర్తిగా మద్రాసు ప్రభుత్వం వశంలోవుంటుంది.

వస్త్రాల కంట్రోలు రద్దు

జూన్ నెలారంభములో భారతప్రభుత్వ ప్రకటన

పూనా, మే 9. బట్టల కంట్రోలును తొలగించువిషయమై ఇండియా గవర్నమెంటు ఆలోచించుచున్నారు. ఆయా బట్టలమిల్లు వ్యాపారస్థుల ప్రతినిధులున్నూ రాష్ట్రీయ ప్రభుత్వముల ప్రతినిధులున్నూ సమావేశమై సభచేసి మేసెల మూడో వారంలో ఒక నిర్ణయం చేయగలరు.

ఈవిషయమై ఇండియా గవర్నమెంటు వారు జూను నెలారంభములో ఒక ప్రకటన చేస్తారు.

రాష్ట్రీయ ప్రభుత్వముల అభిప్రాయములను తెలియజేయవలెనని కేంద్ర ప్రభుత్వం ఉడిగింది. రాష్ట్రీయ ప్రభుత్వములజవాబులు మే 15 తేదీకి అందజేయబడును.

వచ్చేనెలలో కంట్రోలు రద్దుచేయబడవచ్చునని ఇండియా ప్రభుత్వవర్గములతో పరిచయముగలవారి ద్వారా తెలియుచున్నది. బట్టల మిల్లుల ఆసాములు మాత్రము రేమను ప్రమాణం ప్రకారము తక్కబట్టలను సన్నని బట్టలను సప్లయి చేయవలెను. ధరల కంట్రోలు మాత్రము తొలగింపబడును కాబట్టి ఎంత సరకును ఉత్పత్తిచేయవలెనో ఎంతవరకు ఏ ప్రాంతాలకు రవాణా కావలెనో దానికి మాత్రము కంట్రోలు యథావిధిగానే యుండును.

కాంగ్రెసు మంత్రులే ఉండాలి

పరాను తెగల సమావేశంలో తీర్మానము

పెషావర్, మే 9. సరిహద్దురాష్ట్రములోని ఆఫ్రిడీ పరానుజాతులవారు అనేక తెగలవారు అనగా మాలిక్దినుఖేల, కూకీఖేల, గమూర్‌ఖేల, జాకాఖేల, సెరాఖేల మున్నగు అనేక తెగలవారు ఇటీవల సభచేసి యీ క్రింది రీతిగా తీర్మానము చేసిరి

సరిహద్దురాష్ట్రగవర్నరున్నూ, వైస్రాయియున్నూ యిటీవల పర్యటనచేసి జమ్రూదుకు లండికోటాలకు విచ్చేసిరప్పుడు సరిహద్దు రాష్ట్రములోని కాంగ్రెసు మంత్రి వర్గము మరద్దు చేయవలెని ఆఫ్రిదీ మారికలు వైస్రాయికి సరిహద్దురాష్ట్ర గవర్నరుకు విన్నవించియుండిరి అట్టిపని ఎంతమాత్రము జరుగకూడదనియు, సరిహద్దురాష్ట్రప్రధానియగు డా॥ ఖానుసాహెబుగారి యెడలను, ఖాను అబ్దుల్ గఫూరుఖానుగారి యెడలను తమకు పరిపూర్ణ విశ్వాసము కలదనియు వారి కృషివల్లనే యీ రాష్ట్రంలోని పరానులో స్వాతంత్ర్యదీక్ష పురిగొల్పబడెనని యు తీర్మానము చేసిరి.

పరాను తెగలవారికి పరియైన పక్షపాతకార్యములను కలుగజేయుటకు పూనుకొని ఏ కమిటీయైనను ప్రజాభిప్రాయమును తెలిసికొనగోరే యెడల ఆట్టి కమిటీ యెదుట యీ తెగలవారు తమ అభిప్రాయములను నివేదించుటకు సిద్ధముగా నున్నారనియు పై జెప్పిన యిద్దరు నాయకులఆజ్ఞలను శిరసావహించుటకు సిద్ధంగా ఉన్నామనియు తీర్మానించిరి

"సరిహద్దు గవర్నరు తొలగిపోవాలి"

ఢిల్లీ, మే 10 ఢిల్లీరాష్ట్ర సోషలిస్టు పార్టీ కమిటీవారి యాజమాన్యమున నేటి సాయంకాల మొక బహిరంగసభ జరుపబడెను. సరిహద్దురాష్ట్ర గవర్నరైన సర్ ఓలాఫ్ కారోగారిని ఆపదవిలోని తొలగించి తీసివేయవలెననితీర్మానింపబడెను. వివిధ రాష్ట్రములలోని బ్రిటిషుగవర్నరులను తొలగించి వారి స్థానే భారతీయులను నియమించవలెను అని కూడా తీర్మానింపబడెను. వైజాయిప్రభుత్వము జయప్రకాశ్ నారాయణుగారిని అరెస్టుచేసిన విషయమును గర్హించుచు మరొకతీర్మానము చేయబడెను

ముస్లిమ్ లీగుకు లోబడియుండరు

సర్దార్ స్వర్ణసింగ్ ప్రకటన

లాహోరు, మే 10. ముస్లిమ్ లీగుకు లోబడి యుండకుండుటకు సిక్కులు కృతనిశ్చయులై యున్నారని నేడు పంజాబు ఎసెంబ్లీ పాంథిక్ పార్టీనాయకుడు సర్దార్ స్వర్ణసింగుగారు ప్రకటించిరి.

గోదావరి జిల్లాలలో ఆహార విషమస్థితి

శ్రీప్రకాశం పంతులుగారి ప్రకటన

ఏలూరు, మే 11: 'పంట సమృద్ధిగా వుండే డెల్టా ప్రాంతాలలోకి ధాలా బియ్యండిపోలు పట్టిపోయి వున్నాయని తూర్పు గోదావరి జిల్లా జిల్లదంతోడనే గ్రామస్థులూ, కూలీలూ నాకు తెలియచేశారు. మెట్ట ప్రాంతాలలో పరిస్థితులు మరీ హీనంగా వున్నాయి. మిల్లులవారు ధాన్యం సేకరించడంలో విఫలులైనారు. రేమనింగు అమలులోవున్న రాజమండ్రిలో 3 రోజులకు సరిపోయేసరుకూ, కాకినాడాలో 5 రోజులకు సరిపోయేసరకూ మాత్రమే నిలవవున్నాయి. సహకార సంఘాలనుంచి సేకరణపని తప్పించినప్పటినుంచీ రైతులు ధాన్యం ఇవ్వడంలేదు. ఇది చాలా అవుసరమైన విషయం. బాధ్యతగల ప్రభుత్వసభ్యు డెవరైనా ఈప్రాంతాలకువచ్చి, తగు ఏర్పాట్లు చేయాలి' అని శ్రీ టంగుటూరు ప్రకాశంపంతులుగారు ఒక ప్రకటనచేశారు.

శ్రీ పంతులుగారి ప్రకటనలో ఇంకా యీ అంశాలున్నాయి పశ్చిమగోదావరి జిల్లాలో మిల్లరస్థితి ఇంకా హీనంగా వుంది. ఏప్రిల్ 27 నుంచీ మే 7 వరకూ 3 వేల టన్నుల ధాన్యమైనా సేకరించబడలేదు. ఇప్పుడైనా సేకరణను తిరిగి సహకార సంఘాలకు అప్పగించడం ప్రభుత్వ కనీస కర్తవ్యం.

ఉద్యోగుల అసందర్భ విమర్శలు

దేశస్థితి ఇట్లా వుండగా సివిల్ సర్వెంట్లు, బహిరంగంగాపూర్వ మంత్రివర్గాన్

ప్రొవిటోన్



శరీర మాంద్యము, మానసిక పరిశ్రమ, ఆకలి లేకుండుట, పోషణ లోపించుట, నరముల దౌర్బల్యము, ఆహారము సరిగా జీవకణాలుగా మారకపోవుట, మొదలైన వాటిని జయించడానికి ప్రొవిటోన్ మంచిది.

ప్రసిద్ధ ఔషధ విక్రేత లందరివద్ద దొరకును

మాన్యుఫాక్చరర్సు:

TRINITY PHARMACEUTICALS (INDIA) LTD., MADURA.

డిస్పోజల్సు

రీజియనల్ కమిషనర్, (డిస్పోజల్సు), సదరన్ సర్కిల్

యునైటెడ్ ఇండియా లైఫ్ బిల్డింగు, ఎస్ప్లనేడ్, మద్రాసు.

వేలము అమ్మకముల రద్దు

మామూలు కాల్వేజి అయిటముల అమ్మకమునకు షెడ్యూలు కాబడిన దిగువ వేలములు అనగా.

(1) విశాఖపట్టణం ఎస్. టి. డి. వద్ద 22–5–47 తేదీ.
(2) కోయంబత్తూరు ఎస్. ఎస్. డి. వద్ద 26–5–47. తేదీ.
(3) కొచ్చిన్‌లో ఎస్. ఎస్. డి. వద్ద 27–5–47 తేదీ.

రద్దుచేయబడినవి.

శ్వాన్ ఫౌంట్ పెన్ను

ఉత్తమమైన బ్రిటిష్ తయారు

నెం. F. 105; F. 205

యుద్ధానంతరపు కొత్తరకముల స్టాకులు ఇప్పుడు వచ్చియున్నవి.

సెల్ఫు ఫిల్లింగ్.

ఆకర్షణీయమైన రంగులు

14 క్యారట్ బంగారు పాలీలు.



ఖరీదు గమనించండి రు. 18-8 నికరం.

దొరకగల, ఖరీదైన ఫౌంటెన్ పెన్నులలో ఉత్తమమైనది.

P. ORR & SONS, LTD,
MADRAS & OOTACAMUND.

ఏడు రూపాయలకు ఐదు గడియారాలు.

3 డిక్షిస్టు వాచీలు

2 మ్యూట్ రిస్టువాచీలు

ఫ్యాన్సీ న్యూగోల్డు అందమైన ఆభరణములను వ్యాపారచుటకు కంపెనీవారు తమ కౌతాదారులకు పైగడియారములను వుచితముగా పంచుటకు నిశ్చయించినారు. 4 జతల గాజులు డైమండ్ కట్, 2 వ్రేలి వుంగరములు బాంబే ఫ్యాషన్, ఒక జత టాపులు, ఒక లాకెట్ చెయిన్, ఒక పెట్టెలో అయిదు గడియారములతో 25 అందమైన బహుమతులు యేడురూపాయలకే పంపబడును. ప్యాకింగు పోస్టేజి వగైరా రు 1-5-0 అదనము.

గ్యారంటీ —నచ్చకపోతే ఖరీదు వాపసు. ఇటువంటి అవకాశము అరుదుగా లభించును మీ అడ్రసు స్పష్టముగా వ్రాయండి. 7(2-72)

American N. G Co (APM) PB 61, Lahore

డాక్టర్ శ్రీపాదకృష్ణమూర్తిశాస్త్రిసన్సు
రాజమండ్రి (M.S.M.RY)
మా 250 రకముల శాస్త్రీయౌషధములును,
మా అనుభూతమందులనుమా గ్రంథములనుమా వద్దనుమా ఏజంట్లుఅందరివద్దనుఎల్లప్పుడుసిద్ధముగనుండును
N.B:-మాకుఆంధ్రదేశమందుసుమారు 100 ఏజన్సీలుకలవు.

కృష్ణా పెన్నానదులపై సోమసీలవద్ద ప్రాజెక్టు

ప్రభుత్వ సన్నాహాలను గురించి భక్తవత్సలంగారి ప్రకటన

తిరుపతి, మే 8 ఆహారోత్పత్తి, ఆర్థికాభివృద్ధి విషయాలలో రాష్ట్రం స్వయం సమృద్ధమయేటట్లు చేయడానికే ప్రభుత్వం ఇర్రిగేషనల్ ప్రాజెక్టులు నిర్మించ తలపెట్టినదని పబ్లిక్ వర్క్సు మంత్రి శ్రీ భక్తవత్సలంగారు ఇవ్వాళ ఇక్కడ పత్రికా ప్రతినిధులతో ప్రసంగిస్తూ అన్నారు.

తుంగభద్రా ప్రాజెక్టు నిర్మాణం జరుగుతున్నది. దానివల్ల బళ్ళారి, కర్నూలు జిల్లాలలో 8 లక్షల ఎకరాల భూమి సాగవుతుంది. నెల్లూరు జిల్లాలో సోమసీవద్ద కృష్ణా-పెన్నా ప్రాజెక్టుకడితే నెల్లూరు, కాళహస్తిప్రాంతాలలోనూ, వెంగళ్పట్టు, ఉత్తర ఆర్కాడు జిల్లాలలో కొన్ని ప్రాంతాలలోనూ దాదాపు 20 లక్షల ఎకరాలు సాగుభూమి సాగుకిందికి వస్తుంది. ఈ ప్రాజెక్టు కట్టడం అనువైన పనేనని అమెరికన్ నిపుణులు పరిశీలించి చెప్పారు. నెల్లూరు కర్నూలు జిల్లాల ప్రజలు ఈ ప్రాజెక్టు చాలా అవసరమని కోరుకున్నారు. త్వరలోనే ఈ ప్రాజెక్టు నిర్మాణం విషయంలో ప్రాథమిక పనులు ప్రారంభిస్తాము. అని మంత్రిగారన్నారు.

ప్రభుత్వం పెద్ద ప్రాజెక్టు నిర్మాణం విషయాల్లోనే కాక, జిల్లా స్వయం సమృద్ధి స్కీము ప్రకారం జిల్లాలు స్వయం సమృద్ధంగా వుండేటందుకు అవుసరమైన మైనరీ ప్రాజెక్టుల నిర్మాణం విషయంలోకూడా శ్రద్ధవహించి పనిచేస్తుందనీ, పెద్ద ప్రాజెక్టులతోనే మన ఇర్రిగేషన్ ఇబ్బందులు తీరవనీ మంత్రిగారన్నారు.

భక్తవత్సలంగారు కాళహస్తి డివిజన్‌లోని ఇరిగేషన్ చెరువులు, కాల్వలు చూసి రేణిగుంట మీదుగా ఇక్కడికి వచ్చారు. రేణిగుంటలో శ్రీ ఓ. ఆర్. కృష్ణస్వామి అయ్యంగార్ రైతులతరఫున ఒక మెమొరాండంలో తమ డివిజన్లోని చెరువులు, కాల్వలు మరమ్మతు చేయించాలని కోరారు. మంత్రిగారు తగుఏర్పాటు చేయిస్తామన్నారు.

తర్వాత మంత్రిగారు తిరుమలై వెళ్లారు అక్కడ దేవస్థానం పేష్కార్ శ్రీ పి. అన్నారావుగారు నీటి సరఫరా, మురుగు కాలువల స్కీములను వెంటనే అభివృద్ధి చేయవలసిన ఆవశ్యకతను విన్నవించారు

తర్వాత మంత్రిగారు నూపరింటెండెంట్ ఇంజనీరు, ధోరానీ, ఎం. ఎల్. ఎ. టి. కె. టి. ఎస్. ఆర్. తాతాచారిగార్లతో తిరుత్తణి బయలుదేరారు. దారిలో గాజులమన్యంవద్ద సువర్ణముఖీనదిని సందర్శించారు అక్కడ నదిగట్లుతెగి పంటభూమిలో ఇసుక మేట వేసింది ఇకముందు అట్టిది జరుగకుండా చేసేందుకు తాము ఏమిచేయదలచినదీ ఇంజనీరింగు అధికారులు మంత్రిగారికి తెలియచేశారు.

తిరుత్తనిలో పంచాయతీ బోర్డువారు స్థానికావుసరాలు తెలుపుతూ మంత్రిగారికి మెమొరాండం సమర్పించారు. చిత్తూరుజిల్లాబోర్డు స్పెషల్ ఆఫీసరు శ్రీ పి. అమృతగణేశన్‌గారు, మైనర్‌వర్క్సు నిర్వహించడంలో వస్తున్న ఇబ్బందులను మంత్రిగారికి విన్నవించారు.

జమీన్ రైతుసంఘ కార్యదర్శి మంత్రిగారికొక మెమొరాండం సమర్పిస్తూ, తిరుమల తిరుపతి దేవస్థానం తాలూకా గ్రామాలలో భూమిశిస్తులు చాలా అధికంగా వున్నాయనీ, జమీందారీలను త్వరలో రద్దుచేయడం సాధ్యంకాకపోతే, ప్రభుత్వం వెంటనే దేవస్థానం తాలూకా 750 గ్రామాలనూ స్వాధీనం చేసుకోవడం దేవస్థానానికీ, ప్రజలకు కూడా మేలుఅనీ తెలియచేశారు. గ్రామాలకు రాకపోకల సౌకర్యాలు ఏర్పరచాలన్నారు.

పిమ్మట మంత్రిగారు తిరుత్తని దేవాలయం సందర్శించారు. రాత్రి పంచాయతీ బోర్డు ప్రెసిడెంటు శ్రీ డి. మునిరత్నం నాయుడుగారు మంత్రిగారికి విందుచేశారు.

ఈ రోజు వుదయం మంత్రి భక్తవత్సలంగారు శ్రీ పి. సుందరవరదులు నాయుడుగారి రామనగరంతోట సందర్శించారు. నాయుడుగారు 200 ఎకరాల తోటలో వ్యవసాయకృషి చేస్తున్నారు. ఇటువంటి తోటలకు ఎలెక్ట్రిసిటీ వినియోగించుకొనే విధానమైన సరుపాయంలో ఎక్కువచేయాలని వారు మంత్రిగారిని కోరారు. మంత్రిగారు తప్పకుండా చేయగలిగినంత సహాయం చేస్తామన్నారు. (స్వ. వి)

చేనేతమజూరీల కంట్రోలుకు అనుమతి

విజయనగరం, మే 8: ప్రభుత్వం వారు చేనేత మజూరీలను కంట్రోలుచేయ నిర్ణయించినందుకు అనుమతి తెలుపుతూ ఇది విరమించకపోతే తాము సహాయ నిరాకరణం చేయవలసివస్తుందని శృంగవరపుకోటతాలూకా కృష్ణాపురం చేనేత కాంగ్రెసువారు తీర్మానించారు.

రజకుల కోర్కెలు

రాష్ట్రసంఘ కార్యవర్గ తీర్మానాలు

బెజవాడ, మే 7 రజకవృత్తికి ముఖ్యావుపకరణాలైన సోడా, నీలిమందు, బ్లీచింగు, కాస్టిక్ వగైరా రజకసంఘాల ద్వారా విరివిగా సరఫరా చేయించవలెనని ప్రభుత్వాన్ని కోరడమూ, ఈ 4-న ఇక్కడ సమావేశమైన రాష్ట్రరజకుల సేవాసంఘ కార్యవర్గంవారు ఒక తీర్మానం చేశారు. రజక నామమును ప్రభుత్వ రికార్డులలో నమోదుచేసే విషయము ప్రజాభిప్రాయం తెలుపవలసిందిగా ప్రభుత్వం చేసిన ప్రకటనను ప్రశంసిస్తూనూ ఈ నెల 31 లోగా ఆయావ్యక్తులూ, సంఘాలూ ఈ విషయమై తమ అభిప్రాయాన్ని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికీ, మంత్రులకూ తెలియచేయవలసిందని హెచ్చరిస్తూనూ, తమ కనీసకోర్కెలు తెలుపుకొనుటకు మంత్రుల వద్దకు రాయబారం పంపడానికి నిశ్చయిస్తూనూ, రాష్ట్రసంఘంయాజమాన్యాన బెజవాడనుంచి అక్టోబరుమాసం లగాయతు 'రజక'అనే పత్రికను ప్రచురించ నిశ్చయించి అందుకు విరాళాలు అర్థిస్తూనూ తీర్మానాలు చేశారు.

రాజమండ్రితాలూకాలో నీటిసప్లయి ఏర్పాట్లు

రాజమండ్రి, మే 7 ఈ తాలూకా పిడింగొయ్య, తప్పలగొయ్య, పుణ్యక్షేత్రం, భూపాలపట్నం, లాలాచెరువు, రామదాసుపేట శ్రీ కృష్ణపట్నం గ్రామాలలో నీటి ఎద్దడి సంభవించినందున, గ్రామాభివృద్ధికాసివారు నీటి సప్లయిఏర్పాట్లు చేశారు స్థానిక మునిసిపాలిటీ వారుతాము రిజర్వాయరునుండి ఆగ్రామాలకు నీరు సప్లయిచేయడానికి అంగీకరించారు. నీరు తీసుకుపోయేందుకు పి. డబ్ల్యు డి. వారు 2 లారీలనూ, ఆంధ్రాపేపరు మిల్లువారు ఒక లారీనీ ఇచ్చారు ప్రభుత్వంవారు ఇందుకు ఎనిమిదివేల రూపాయలు మంజూరుచేశారు.

వింత ఏమిటంటే ఈ గ్రామాలన్నీ రాజమండ్రికి, గోదావరినదికి కొద్ది మైళ్ళ దూరంలో వున్నప్పటికీ నీటి ఎద్దడి కలగడం. ఈ తాలూకాలో ఇంకాకొన్ని గ్రామాలలోకూడా నీటి కరువు క్షోభిస్తపడుతున్నది. స్వ. వి

గుంటూరు జిల్లాలో వేరుశనగపిండి కొరత

గుంటూరు, మే 8 గుంటూరు జిల్లాలో ఎరువుగా వుపయోగించే వేరుశనగపిండి కొరతగా వున్నదనీ, ఈ సందర్భంలో ప్రభుత్వం ఉదాసీనతవహిస్తే ఎరువులు కొరకక వ్యవసాయం తీరనిదెబ్బ తింటుందనీ, కనుక ప్రభుత్వంవారు వెంటనే జోక్యం కల్గించుకొని యీ దిగువ ప్రకారం చేయాలనీ గుంటూరుజిల్లా రైతుసంఘ సహాయ కార్యదర్శి విజ్ఞప్తి చేస్తున్నారు

గుంటూరు జిల్లానుండి ఎగుమతులు ఆపాలి. వెంటనే నిజాం, మొదలైన మిగులు ప్రాంతాలనుండి దిగుమతులు చేకూరాలి.

ప్రస్తుతం మిల్లు యజమానులవద్ద నిల్వలున్న వేరుశనగకాయి, యిరుముందు కొనుగోలుచేసే కాయలెక్కలు తీస్తూ ఉత్పత్తి అయే ఎరువును అంచనావేసి సేకరిస్తూండాలి.

జిల్లాలో డిపార్టుమెంటు డిపోలను యింకా ఎక్కువగా తెరచి డిపోలకు సకాలంలో సప్లై చేస్తూ వుండాలి.

రైతులకు పర్మిట్లమీద ఎక్కడ తెచ్చుకునే వీలువుంటే అచ్చటనుండి తెచ్చుకునే అవకాశం కలిగించాలి.

తూ॥ గో॥ జిల్లా ప్రాథమిక ఉపాధ్యాయుల మహాసభ

రాజమండ్రి, మే 6 తూర్పు గోదావరిజిల్లా ప్రాథమిక ఉపాధ్యాయుల మహాసభ, 4 తేదిన, ఇక్కడ శ్రీ రాయపం వెంకటశివుడుగారి అధ్యక్షతను జరిగెను.

రావుబహద్దరు అవసరాల రామారావు పంతులుగారు సభా ప్రారంభోపన్యాసములో ఉపాధ్యాయులనుకూడా ప్రావిన్షియల్ కౌన్సిలరుగా మార్చుట మంచిదనిరి

అధ్యక్షులు ఉపన్యసించుచు ఉపాధ్యాయుల జీతము ఎక్కువ చేయవలెననియు, ఉపాధ్యాయులు సమ్మెలకు దిగకూడదనియు హెచ్చరించిరి.

పరాన్ విశ్వేశ్వరరావు, ముట్నూరి సోమసుందరం, అయ్యగారి చిరంజీవి, పందిరి జగదాంబగారుకూడా ఉపన్యసించిరి

ప్రాథమిక ఉపాధ్యాయుల జీతము ఎక్కువచేయవలెననియు, వారి ఉద్యోగములనుకూడా ప్రావిన్షియలైజు చేయుమనియు కోరుచు సభవారు తీర్మానించిరి. (స్వ వి)

భమిడిపాటివారి సన్మానం

శ్రీ విక్రమదేవవర్మ విరాళం

రాజమండ్రి, మే 7 శ్రీ భమిడిపాటి రామేశ్వరరావుగారి సన్మాన సందర్భంలో శ్రీ విక్రమదేవవర్మగారు 200 రూ విరాళం పంపారు. స్వ. వి.

త్రాగుబోతుల దుర్మరణం

సారాకొట్టువారి అరెస్టు

కడప, మే 9 రాయచోటితాలూకా ఒకిలేడుగ్రామం సమీపంలో ఈనెల 1 వ తేదీరాత్రి ముగ్గురు మనుష్యులు దెబ్బలు తిని చనిపోయారు. వీరారాత్రి బెస్తపల్లె పల్లి వెంకటేపు అనేవానివద్ద దొంగతనంగా సారాయితాగారట. వెంకటేపుపైకం అడిగగా అతణ్ణి కొట్టారట. ఆ పైన వెంకటేపు భార్యా, కొడుకులు ముగ్గురూ, ఆ ముగ్గురిరీ కర్రలతో బాదారట. ఆ దెబ్బలకు వారిలో ఖద్దరు అక్కడే మరణించారట. మూడో అతను ఆస్పత్రికి తీసుకుపోతూండగా దారిలో చనిపోయాడట.

పోలీసువారు వెంకటేపు భార్యనూ, ముగ్గురు కొడుకులనూ అరెస్టుచేశారు. వెంకటేపు కనిపించలేదు. దర్యాప్తు జరుగుతున్నది.

ఖాదీపరిశ్రమ - చేనేత కాంగ్రెసువారి ధర్మం

పటమట, మే 7 ఆజాద్ శిబిరం పక్షాన శ్రీ గోపరాజు రామచంద్రరావు, పాతూరి నాగభూషణంగార్లు ఇట్లు వ్రాస్తున్నారు —

నేడు దేశంలో కాంగ్రెసుకు అనుబంధంగా అనేక సంస్థలు బయలుదేరినవి. ఇందులో చేతిపరిశ్రమకు సంబంధించి చేనేత కాంగ్రెసు అనేసంస్థ ఆంధ్రదేశంలో కొంతకాలంనుండి తీవ్రప్రచారం సాగిస్తున్నది. నూలుకొరత విషయమై సత్యాగ్రహం చేయాలనికూడ ఈసంఘం మీటింగుల తీర్మానించినట్లు పత్రికలద్వారావిన్నాం.

ఖద్దరుత్పత్తి పెరగడానికి చేతయిబ్బంది చాలాచోట్ల ప్రతిబంధకంగా వుంది. పడికినూలు ఎంత మజూరి యిచ్చినా చేసేవారు లేక చాలచోట్ల బోలెడు పడుకునూలు నిల్వఉన్నది. చేసేవారు లేని కారణంచేత పడుకువారి ఉత్సాహం తగ్గి చాలా రాట్నాలు మూలబడడంకూడ సంభవిస్తున్నది. కాంగ్రెసు సూత్రాలలో సంపూర్ణ విశ్వాసమున్న చేనేత కాంగ్రెసు పెద్దలు యీ విషయంలో తమధర్మాన్ని గుర్తించి వెంటనే యీలోటును తీర్చడానికి తగు విధంగా కృషిచేయ గలరని నమ్ముకున్నాము. హక్కులలోసం పోరాడటంతో సంఘాలు తమపని తీరినట్లు భావించరాదు. తమవిధుల నెంత చక్కగా నెరవేర్చితే హక్కులవిషయమై వారికంత యెక్కువ అధికారం యేర్పడుతుంది. ఈ విషయమై చేనేత కాంగ్రెసుపెద్దలు తమసంఘం వైఖరిని పత్రికలద్వారా తెలిపి పడుకువారి యిబ్బందుల తీర్చగలరని ఆశించుచున్నాం.

మునిసిపాలిటీ వారి గృహనిర్మాణ ప్రణాళికలు

నరసరావుపేట, మే 8. ఈ వూళ్ళో ఇండ్లకరువు తీర్చుటకు మునిసిపల్ వుద్యోగులకు ఇళ్ళు యేర్పాటుచేయుటకు మునిసిపాలిటీవారు రెండు ప్రణాళికలు ప్రారంభించి, అమలు జరుపుచున్నారు. మునిసిపాలిటీ జవానులు వగైరా కొద్ది నౌకర్లు 84 మందికి స్వల్పక్రమకు స్థలములు యిచ్చారు.

మునిసిపాలిటీ ఉన్నతోద్యోగులు (ఉపాధ్యాయులతో సహా) మొత్తము 80 మందికి ఇండ్లు యేర్పరచు నిమిత్తము య 11-15 సెంట్ల స్థలము సంపాదించి, లేఔటు ప్లానింగు రూల్సు ప్రకారం, 400 చ॥ గజ॥ మొదలు 600 చ॥ గజ॥ వల స్లాట్లు వేయించారు. ఈ రెండుచోట్లా ఇళ్ళు కడుతున్నారు. ఈ రెండు స్కీములలో మొత్తం 125 ఇండ్లు తయారుగానున్నవి. ఇండ్లు కట్టుటకు కావలసిన మొత్తము భీమా పద్ధతిమీద యేర్పాటు చేయబడి, 10 సం॥ లు అద్దెకు బదులు ప్రీమియములు చెల్లించిన తరువాత, యిళ్ళు వాటిలో నివశించువారికవుతాయి. (స్వ వి.)

ఆంధ్రరాష్ట్ర నిమ్నజాతీయ లీగు మహాజనసభ

పామర్రు, మే 8 ఆంధ్రరాష్ట్ర నిమ్నజాతీయ లీగు మహాజనసభ, ఈ వూరులో మే 14, 15 తేదీలలో శ్రీ టి. వి. రాఘవులుగారి అధ్యక్షతను జరుగును. మదరాసు మాజీ ప్రధానమంత్రి శ్రీ టంగుటూరి ప్రకాశం పంతులుగారు సభాప్రారంభకులుగాను, మాజీ పార్లమెంటరీ కార్యదర్శి వారిచన సేవాసంఘాధ్యక్షులు శ్రీ వి. ఎస్. మూర్తిగారు జండా ప్రతిష్ఠాపకులుగాను వుండుటకు అంగీకరించిరి. కేంద్ర ప్రభుత్వ కార్మిక శాఖా మాత్యులు జగ్జీవన రామ్‌గారు మహాసభకు ప్రత్యేకముగా ఆహ్వానింపబడిరి.

పెద్దపులి నోటబడి యువకుని మరణం

ఈనెల 2 వ తేదీన సిద్ధవటానికి 8 మైళ్లలో 18 వయస్సు యువకుడొకడు పెద్దపులి నోటబడి మరణించినట్లు తెలుస్తున్నది.

మీ రవాణా సమస్య తీరినది!

ఆగనక్కరలేదు పర్మిట్లు లేవు



ఇవుడే ప్యాకింగు విప్పారు—కొత్త G. M. C. 3 టన్నుల, 6×6 కాంబినేషన్ కార్గోకారియర్, డంపు ట్రక్కులు. 6 సిలెండరులు 30 H. P. ఇంజను. ఇంజనుకు అవతల మెకానికల్ హైడ్రాలిక్ టిప్పింగు గేరు పని చేయును. పబ్లిక్‌వర్క్సు, మునిసిపలు రవాణాపనులకు చాలఅనుకూలమైనది. మంచిస్థితిలోనున్న, వాడిన ట్రక్కులుకూడ దొరకును.

ఆలెంబెర్రీ అండ్ కో లిమిటెడ్
AND COMPANY LIMITED
62, Pearu Road, Calcutta
A DALMIA-JAIN ENTERPRISE

బ్రాంచీలు
24 B, పార్కు స్ట్రీట్, కలకత్తా, న్యూఢిల్లీ, లక్నో, డిబ్రుగర్, హజారీబాగ్, బొంబాయి, మద్రాసు, లాహోరు, నాగపూర్, కరాచీ

ఆలెంబెర్రీ అండ్ కో లిమిటెడ్,

62, హజ్రారోడు, కలకత్తా, దాల్మియా జైన్‌వారి కంపెనీ.

సెంట్రల్ ప్రావిన్సెస్, బీరారులనుండి భోగట్టాలకు మా ప్రతినిధి శ్రీ డి. డి. కేజ్‌డివాల్, ధంతోలి, నాగపూరుకు వ్రాయవలెను.

మెసర్సు సిండియా స్టీం నావిగేషన్ కంపెనీ లిమిటెడ్

వారి ఎస్. ఎస్. ఫింగిల్‌స్టన్, విశాఖపట్టణము నుండి రంగూనుకు 1947-వ సం॥ మే 28-వ తేదీ గాని ఆ ప్రాంతమునగాని బయలుదేరును. అందులో మొదటి తరగతి, రెండవ తరగతి, డెక్ ప్రయాణీకులు ప్రయాణించవచ్చును.

ఇండియా ప్రభుత్వమువారి బర్మా ప్రభుత్వము వారి జారీచేసిన ఐడెంటిటీ సర్టిఫికెట్లు గాని, పర్మిట్లు కాని కలిగియుండి, రంగూనుకు వెళ్ళదలచిన ప్రయాణీకు లెల్లరు విశాఖపట్టణములోని ప్రొటెక్టర్ ఆఫ్ ఎమిగ్రంట్సువారి యెదుట పరీక్షకు హాజరుకావలెను. బర్మా వెళ్ళుటకు వీరు అనుమతించినవారికి మాత్రమే టిక్కెట్లు యివ్వబడును

ప్రయాణీకులు, టీకాల సర్టిఫికెట్లు గూడ కలిగియుండవలెను.

దంతములు పరిశుభ్రముగా వుంచుటకు ఆధునిక దంతవైద్యులు రెండువిషయాలనుసిఫారసుచేయుదురు

1. బ్రషు ఎల్లప్పుడు చిగుళ్ళదగ్గరనుండి పంటి కొనలవైపు పంటిసందులలో కలుపుకొని తోమవలెను. అడ్డముగా యెప్పుడు తోముకొనగూడదు. ప్రతిమూడుమాసాలకు బ్రషును మార్చుచుండవలెను.

2. మంచిరకము టూత్ పేస్టును వాడుడు "నీం టూత్ పేస్టు"నందు శిలాక్షేళ్లగుణము కలిగి వుండును. అది చిగుళ్ళమీద బాగా పనిచేయును. మీ చిగుళ్ళు గట్టిపడి, దంతములు తెల్లగాను మెరుగుగాను వుండును. నీం టూత్ పేస్టు వాడుకలో పొదిమిగా వుండును.

"నీం" టూత్ పేస్టు
కలకత్తా కెమికల్



Neem
TOOTH-PASTE

COPYRIGHT, CALCUTTA CHEMICAL J.N.1

మీ లివరునందలి పిత్తమును ప్రకోపింప చెయ్యండి-

రసభస్మం వాడకుండా చెయ్యండి— అప్పుడు మీరు ఉదయాన పక్కమీంచి అతి ఉత్సాహంగా దుముకుంటూ లేస్తారు.

ప్రతిదినం మీ లివరు 24 ఔన్సుల పిత్తరసాన్ని పేగులలోకి పంపుతూ ఉండాలి. ఈ పిత్తం ధారాళంగా ప్రవహింపకపోతే మీ ఆహారం జీర్ణం కాకపోవచ్చు. అది పేగులలోనే నిలిచి, పాడయిపోవచ్చు. అప్పుడు వాయువుతో మీ పొట్ట ఉబ్బరిస్తుంది మీకు మలబద్ధం ఏర్పడుతుంది. చికాకుగా, నిరుత్సాహంగా ఉంటుంది.

ఈ 24 ఔన్సుల పిత్తరసాన్ని పేగులలోకి ధారాళంగా పంపేందుకూ, మీకు చురుకుతనం కలిగించేందుకూ చిరకాలంగా ఉన్న ఈ కార్టర్స్ లిటిల్ లివర్ మాత్రలు ఉపకరిస్తవి. సేడొక ప్యాకేజి తెప్పించండి. సేవించవలసిన విధంగా సేవించండి. పిత్తం ధారాళంగా ప్రవహింపజేసేందుకుపటువైనది. కార్టర్స్ లిటిల్ లివరుమాత్రలు కోరండి.

No. B. 31

సంతసము

యుద్ధానంతర రేడియో

H. E. C. (బ్రిటిషు)

ధర తక్కువ. అధికశక్తిగలది. కరెంటు ఖర్చు తక్కువ. మాతన ఏర్పాటులు కలవు. మృదుమధురమైన సంగీతము నిచ్చును. మీరు రేడియోను కొనే ముందు H. E. C. రేడియోను చూడండి.

నాథమ్స్ రేడియో సేల్సు & సర్వీసు,

బ్లూ లైట్ ఎదురు,

గుంటూరు. P. Box 59

విజయ సింధూరము

రిజిష్టర్డు

స్త్రీలహిస్టీరియా, కుసుమ వ్యాధులను హరించును.

తులము రు 4-0-0.

శ్రీకృష్ణ ఆయుర్వేద ఫార్మసీ

హెడ్డాఫీసు:- ఏలూరు

కుష్ఠు బొల్లి

తుదిరోగాదులకు మావద్ద గ్యారంటీ చికిత్సపొందుడు వివరములకు: యస్. సుబ్బారెడ్డి అండ్ కో., గోపాలపురం, తూర్పుగోదావరి (Via) తణుకు. M S M

ఇండియన్ బ్యాంక్ లి.

ఈ బ్యాంకుయొక్క హెడ్డాఫీసులోను, బ్రాంచీలలోను ఇపుడు సీజన్ డిపాజిట్లు రు 10,000/-లు అంతకు పైమొత్తములకు, మూడు మొదలు నాలుగు నెలలవరకు యీ దిగువ వడ్డీ రేటుకు తీసికొనబడును.

3 నెలలకు సాలుకు 2¼%

4 నెలలకు ,, 2½%

అటువంటి డిపాజిట్లు 1947 సెప్టెంబరు 30 వ తేదీ తరువాత నిలవుండ నీయబడవు.

ఎన్. గోపాల అయ్యర్,

సెక్రటరి, మద్రాసు.

IBN/102.

జూట్ మిల్లు కార్మికుల సమ్మె

6 గురి బర్తరఫ్

ఏలూరు, మే 10 స్థానిక జూటుమిల్లు కార్మికులు మొన్న 6 వ సానుభూతి సమ్మెచేసిన కారణాన మిల్లు యజమానులు 6, 7 తేదీలలో మిల్లు మూసివేసి 8 వ తేదీన మిల్లు తెరిచారు. ఆ రోజున కార్మికులు మిల్లుకురాగా 6 గురిని తీసివేసినట్లు తెలియచేశారు. దానిమీదట కార్మికులు, ఆ 6 గురినీ చేర్చుకుంటేగాని పనిలోకి రామన్నారు. యజమానులు అందుకు ఒప్పుకోకుండా మిల్లు పడుపుతూనే వున్నారు. కార్మికసంఘంవారు ఎంత ప్రయత్నించినా, 8 వ తేదీన 180 మంది కార్మికులూ 9-వ 250 మందీ, ఇవ్వాళ 275 మంది పనిలోకి వెళ్లారు. మిల్లు ఆవరణను పోలీసులు కాపలా కాస్తున్నారు. (స్వ.వి.)

'జైభారత్'

కాకినాడ, మే 8: శ్రీ మద్దూరి అన్నపూర్ణయ్యగారు, రాజమండ్రినుంచి వెలువడనున్న 'జైభారత్' వారపత్రిక సంపాదకుడుగా, ప్రచురణకర్తగా డిక్లరేషన్ పొందారు.

పత్రికారచయితల సమావేశం

తాడేపల్లిగూడెం, మే 8 ఈతాలూకా పత్రికారచయితల సంఘం శ్రీ యద్దనపూడి సూర్యనారాయణమూర్తి అధ్యక్షతను సమావేశమై, ప్రస్తుతం అద్దెభవనములలోయున్న గవర్నమెంటు ఆఫీసులు విమానాశ్రమబిల్డింగ్సుకు మార్చవలసిందనియు, వ్యభిచారనిర్మూలచట్ట ప్రకారం ఆవృత్తివారికి ప్రత్యేక యిండ్లస్థలము యేర్పాటుచేసి, సంసారులయిండ్లకు దూరముగ యుంచవలసినదని, కొన్ని పత్రికలు, ఏజంట్లకు బోనసు, డిపాజిట్టుకు వడ్డీ యిచ్చుటవలన మిగతాపత్రికలు గూడా యివ్వవలసిందనియు, శ్రీ తుమ్మలపల్లి సత్యనారాయణమూర్తి, కే. కృష్ణారావు గార్లను మెంబర్లుగాచేర్చుకొనుటకు తీర్మానము చేసిరి. (స్వ వి.)

వివాహం

ఆలమూరు, మే 7: లెఫ్టినెంటుకల్నల్ కె. మధుసూదనరావుకున్నూ రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియా (బొంబాయి) స్టాటిస్టిక్సు డైరెక్టరు డాక్టరు ఎస్. సుందరరామశాస్త్రిగారి కుమార్తె సౌ॥ దమయంతికిన్నీ ఈ 4 వ తేదీన పరిణయం జరిగింది.

లంచాలు, దొంగమార్కెటు వ్యతిరేక దినం

బెజవాడ, మే 7: జూన్ 1 తేదీన లంచాలు, దొంగమార్కెటు వ్యతిరేక దినం జరుపవలెనని రాష్ట్ర కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి ప్రకటిస్తున్నారు.

ఆంధ్రాటీచర్స్ ఫెడరేషన్ సమావేశం

భీమవరం, మే 8: ఆంధ్రా టీచర్స్ ఫెడరేషన్ సమావేశం ఇదివరకు నిర్ణయించినట్లు ఈనెల 16 న శాక, 21 న జరుగుతుందని కార్యదర్శి వంగర అప్పయ్యగారు తెలుపుతున్నారు.

ఆంధ్రరైతాంగ విద్యాలయం

దిగువమాఘం, మే 8 ఇక్కడి శివగిరిలో జరుగు ఆంధ్ర రైతాంగ విద్యాలయంలో చేరగోరువారు ఈనెల 15 వరకూ దరఖాస్తులు పెట్టుకో వచ్చునని ప్రచురణ శాఖాధికారి తెలుపుతున్నారు.

మహిళాకాంగ్రెస్ సేవాదళ ఉద్యోగుల తర్ఫీతుకేంద్రం

పళాసా, మే 9 ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ సేవాదళ సంఘంవారి నిర్ణయం ప్రకారం ఇక్కడ ఆంధ్రరాష్ట్ర మహిళా కాంగ్రెస్ సేవాదళోద్యోగుల తర్ఫీతు కేంద్రంకూడా ఏర్పాటు అయింది. ఉత్తర విశాఖ జిల్లానుంచి ముగ్గురూ, పశ్చిమ గోదావరి జిల్లానుంచి ముగ్గురూ, క్రిష్ణా జిల్లానుంచి ఇద్దరూ, గుంటూరుజిల్లానుంచి ముగ్గురూ, నెల్లూరుజిల్లానుంచి ఒకరూ, కర్నూలుజిల్లానుంచి ఇద్దరూ మొత్తం 14 మంది ప్రస్తుతం తర్ఫీతు పొందుతున్నారు.

సంఘం ప్రతినిధి శ్రీమతి సూర్యదేవర అన్నపూర్ణమ్మగారు ఇంకా కొందరిని తీసుకురావడానికి సంచారంచేస్తున్నారు. మేజర్ షానావాజ్ సూచన ప్రకారం పూనాలోని బస్తీసేవాదళమునకు చెందిన శ్రీమతి అననూయా భగవత్ గారు స్త్రీలకు శిక్షణఇచ్చేందుకు వస్తారని తెలుస్తున్నది.

కాంగ్రెస్ సేవాదళ సంఘ సమావేశం

పళాసా, మే 8: ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ సేవాదళసంఘ సమావేశం ఈ 15-వ తేదీ ఉదయం 9 గం॥కు ఇక్కడ జరుగుతుందని కార్యదర్శి గొతులచ్చన్నగారు తెలుపుతున్నారు. సంఘం భవిష్యత్ కార్యక్రమం విషయమై చర్చ జరుగుతుందట.

పట్టణ వార్తలు

ఉపాధ్యాయుల వేతనాలు

ప్రభుత్వ పరిశీలన

చెన్నపురి, మే 10. ఉపాధ్యాయుల వేతనాలవిషయమై విద్యాశాఖా మంత్రి ఆలోచిస్తున్నారనీ, ఈ విషయాన్ని త్వరలో మంత్రివర్గం చర్చించగలరనీ తెలుస్తున్నది.

బేసిక్ విద్యావిధానం

మద్రాసు ప్రభుత్వపు బేసిక్ విద్యావిధాన సలహాసంఘం మే 24 వ తేదీ మధ్యాహ్నం సెక్రటేరియట్‌లో సమావేశమై మద్రాసురాష్ట్రంలో ఈ సంవత్సరం బేసిక్ విద్యాలయాలను, బేసిక్ విద్యాశిక్షణ కేంద్రాలను స్థాపించేవిషయమై చర్చిస్తారని తెలుస్తున్నది. ప్రభుత్వం నియమించిన కమిటీ నివేదికను విచారిస్తారు.

వ్యవసాయ పనిముట్లకు బుణాలు

మదరాసు, మే 10. సస్యాభివృద్ధి స్కీము ననుసరించి మదరాసు ప్రభుత్వంవారు వ్యవసాయదారులు యంత్రసామగ్రి కొనుటకు బుణములను వడ్డీలేకుండా ఇచ్చుటకు నిశ్చయించిరి. మూడేండ్లు గడచినాక వాయిదాలపై వాపసు యివ్వవచ్చును. యంత్రాల ధరలు తెలిసి అవి తెప్పించుకొనగల్గి వాటివల్ల అయ్యే ఖర్చులు బాగా తెలిసినవారే యీ బుణాలు పుచ్చుకోవలెనని కోరుచున్నారు. 31-3-50 సం॥ వరకు యీబుణాలు యిస్తారు.

ఇండ్లస్కీము

మదరాసు ప్రభుత్వంవారు నగరంలో నిర్మింపదలచిన యిండ్లస్కీములో పాల్గొనుటకు మే 5 వ తేదీలోగా 4436 దరఖాస్తులు వచ్చినవి. నగరమంతకు ఒక గృహనిర్మాణసంఘం స్థాపింపబడును. సకాలంలో దరఖాస్తులు పెట్టినవారు అందు సభ్యులుగ నుందురు. (1) ఇలియటు బీచియందు (ఉయూరు) (2) మైలాపూరు (బ్రాడీసురోడు) (3) వినావరం యీ మూడు ప్రాంతాల దరఖాస్తుదారులను మూడు భాగాలుగా చేసిరి. 16 వ తేదీన వినావరం 17 తేదీన మైలాపూరు, 19 తేదీన ఇలియటుబీచి దరఖాస్తుదారుల సభ ఉదయం 10 గం. ఎగ్మూరు మ్యూజియం థియేటరునందు జరుగును. సకాలంలో దరఖాస్తులు పెట్టినవారంతా సభలో పాల్గొనవచ్చును. అని డిస్ట్రిబిజిస్ట్రారుగారు ప్రకటించుచున్నారు.

గౌ॥ క. చంద్రమౌళిగారు

శ్రీ క. చంద్రమౌళిగారు, స్థానికశాఖ మంత్రి 17 తేదీ రాత్రి మదరాసు విడిచి, 18 బెజవాడ, నందిగామ, జగ్గయ్యపేట, 19 తేది కంకిపాడు, వుయ్యూరు, పీరంటలాకు, పామర్రు చూచుకొని రాత్రి బందరు చేరెదరు. 20 తేది పెడన, గుడ్లవల్లేరు, అంగలూరు, గుడివాడ, కనుమోలు, నూజివీడు, ఆకిరిపల్లి చూచి రాత్రి బెజవాడ చేరుదురు. బెజవాడలో ప్రాపెసు సర్వరుల సభ, కార్మికుల సభకు హాజరయి, 22 మంగళగిరి, కంతేరు, అమరావతి పత్తెనపల్లి, 23 తే పిడుగరాళ్ల, రెంటచింతల, మాచర్ల, వినుకొండ, 24 తేదీ నర్సరావుపేట, చిలకలూరుపేట, గుంటూరు, 25 తే నిడుబ్రోలు, ఇంటూరు, కోవూరు, దూలిపూడి, కచనపూడి, రేపల్లి 26 తేదీ భట్టిప్రోలు, కొల్లూరు, తుమ్మలూరు, వల్లభాపురం, చూచి రాత్రి తెనాలిచేరి, 27 ఆటనుండి 28 మదరాసు చేరుదురు. ఆయాఊళ్లో బహిరంగ సభలలో ఉపన్యసింతురు.

పబ్లికు ప్రాసిక్యూటర్లు

మదరాసు నగరంలో క్రాను ప్రాసిక్యూటరులుగను, జిల్లాలలో పబ్లికు ప్రాసిక్యూటరులుగను వకీళ్లను యికముందు మదరాసు ప్రభుత్వంవారే ప్రధానరాజధాని మేజస్ట్రేటు జిల్లా మేజస్ట్రేటుల శిఫార్సుపై నియమింతురు.

మదరాసు జిల్లా ముస్లిములీగు అధ్యక్షులుగ డా॥ నాయంతుల్లా సాహేబుగారు ఎన్నుకొనబడిరి. ఈ పదవికి కార్యవర్గం ఎన్నికలకు తీవ్రమయిన పోటీ జరిగెను.

జాతీయ!సాహితీదర్బార్!

శ్రీ జేరాజు కృష్ణశర్మగారు, ప్రధాన కార్యదర్శి, ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు జాతీయ విజ్ఞాన పరిషత్తు యిలా వ్రాస్తున్నారు.—

జూన్ నెలలో రాష్ట్ర రాజకీయ మహాసభలతోపాటు మద్రాసులో జాతీయ సాహితీదర్బారు జరుగును. ఇంతవరకు తెలుగులో ప్రకటించబడిన జాతీయ రచనల ప్రదర్శనశాల ప్రారంభింపబడును. ఉత్తమ రచనగా నిర్ణయింపబడినవారికి కొద్ది కొద్ది పారితోషికము ఇచ్చి సన్మానం చేస్తాము. లోగడే మా కార్యాలయానికి తమ రచనలను పంపని రచయితలు ఈ నెలాఖరులోపుగా మద్రాసు ఆంధ్రజిల్లా కాంగ్రెసు సంఘము ఆఫీసు నెం 10 రు నరశింగాపురంవీధి, మాంటురోడు మద్రాసు అడ్రసుకు పంపగోరుచున్నాము. రచయితా, పబ్లిషర్సు తమరు ప్రకటించిన జాతీయ రచనలను కలిగిన గ్రంథాలను ప్రదర్శించే నిమిత్తం పైఅడ్రసుకు పంపగోరుతున్నాను.

దేశంలో ఆహారపరిస్థితి

ప్రధానికి ప్రకాశంగారిలేఖ

చెన్నపురి, మే 9 దేశంలో ఆహార పరిస్థితి ఆందోళనకరంగా ఉందనీ, ప్రభుత్వం తక్షణ తీవ్రచర్యలు తీసుకోవాలనీ ఉద్ఘాటిస్తూ శ్రీ టంగుటూరి ప్రకాశం పంతులుగారు ప్రధాని శ్రీ ఓమందూరు రామస్వామిరెడ్డిగారికి ఒక లేఖవ్రాసిరి.

ఆహారవస్తువుల సేకరణ చాలాతక్కువగాఉన్నట్లు ప్రభుత్వప్రకటనవలన తెలుస్తున్నది. ఆహార విషయాలలో ప్రభుత్వం ఏకొంచెం మెత్తదనం చూపిన, పరిస్థితి పూర్తిగా విషమించగలదని శ్రీప్రకాశంగారు హెచ్చరించిరి.

ఆహార వ్యవహారాలలో డా॥ రాజన్ గారు అవలంబిస్తున్న విధానంవల్ల శ్రీ ప్రకాశంగారికి విచారంకలిగినది.

తూర్పుగోదావరిజిల్లాలో పరిస్థితిబాగా లేవున్నదని డా॥ రాజన్ చెప్పినవెంటనే ప్రకాశంగారు అక్కడవిచారించిరి. తూర్పుగోదావరిజిల్లాలో పరిస్థితులు బొత్తిగా బాగుండలేదు. మిల్లుయజమానులు, ఎసుమతులమాట అటుంచి, ఆజిల్లా కుచాలినంతైనా ఆహారధాన్యాన్ని సేకరించలేకుండా ఉన్నారు. ఇది నేను బహిరంగంగా చేస్తున్నానే రారోపణ. డా॥ రాజన్ తమవర్తనను విశదీకరించుకోగలరని ఆశిస్తున్నాను" అని ప్రకాశంగారు లేఖలోవ్రాసిరి.

పశ్చిమగోదావరిజిల్లాలోకూడా పరిస్థితి పాడైనది. మిల్లులు ధాన్యాన్ని సేకరించలేకుండా ఉన్నవి. ప్రస్తుత పుధరలు రైతులకు తృప్తికరంగాలేవు. క్రమంగా ధరలు హెచ్చగలవనీ, అందువల్ల ఇప్పుడమ్మితేనష్టానికి లోనుకాగలరనీ భీతితో రైతులు తమవద్ద నిలవలను విడవడంలేదు. కొత్తగా కోతకువచ్చేపంట స్వంత ఉపయోగానికి అక్కరలేకపోయినా, రెండుమూడు మాసాలలోనుంచి ధరలు రాగలవని ఈజిల్లాలో అందరూ భావిస్తున్నారు.

దిగుమతులద్వారా ఈ రాష్ట్రానికి వచ్చేది ఏమీలేదు. దిగుమతుల కోసం ఈరాష్ట్రంచాలా కష్టపడాలి. భారత ప్రభుత్వానికి వారి సమస్యలు, కష్టాలు వాకిటున్నవి. వారిని ఎవరూ నిందించలేదు. అందువల్ల ఈరాష్ట్రం స్వంత ఉత్పత్తిపైనే ఆధారపడాలి.

ఆహారసమస్యనుగురించి వ్యవహరిచడంలో రాజకీయాలను విడిచిపెట్టాలని చెపుతూ శ్రీ ప్రకాశంగారు ఈ క్రింది సలహాలనిచ్చిరి.

ఆహారవస్తువుల నిలవలు తగ్గుతున్నప్పుడు మాటపట్టింపులు మొదలైనవానిని విడిచిపెట్టి మలబారు జిల్లాలో లేవన్ కోటాను 12 ఔన్సులకు హెచ్చించరాదు.

రైతులకు అవసరమయిన వస్తువులధరలు నైనా తగ్గించాలి, లేదా ధాన్యం ధరలను పెంచాలి. అదీకాకపోతే బోనస్సులివ్వాలి

శ్రీ ప్రకాశంగారు ఆరు రూపాయల బోనస్సు ఇవ్వాలని చేసిన ప్రతిపాదనపై విమర్శలకు సమాధానమిస్తూ, పరిస్థితి విషమించినప్పుడు సాహసంచేసి బోనస్సులివ్వాలనిరి. బోనస్సు ఆరురూపాయలే ఉండనక్కరలేదు. పరిస్థితులనుబట్టి తక్కువగా ఉండవచ్చును.

అది ప్రభుత్వం ఎవరి సహకారం కోరుతున్నదో అట్టి ప్రజల అభీష్టంపై ఆధారపడి వుండాలి. బోనస్సు ఎంత ఇచ్చినప్పటికీ పరిస్థితి చెయ్యిదాటి శోకముందే ప్రకటించాలి.

రిజర్వు పోలీసులను వెంటబెట్టుకుని బలాత్కారంచేసి ధాన్యం వశపర్చుకునే పద్ధతిని - గుంటూరులో జరుగుతున్నట్లు మానాలి. ధాన్యసేకరణ ప్రజల స్వచ్ఛంద సహకారంపై జరగాలి. మంత్రులు జిల్లాలో పర్యటించి మంత్రివర్గ విధానం యొక్క మేలు గురించి ప్రజలకు నచ్చచెప్పాలి.

ఖద్దరుఉత్పత్తి

మార్చి 31 తో అంతమయ్యే మూడు నెలలో ఏడు ఖద్దరు అభివృద్ధి కేంద్రాలందు 10,500 పౌనుల నూలు వడికించిరి. అ. భా. చ. సంఘంవారివద్ద తీసుకున్న నూలుతో సహా 27000 పౌనులు నేతకయిచ్చి 70,000 గజాల వస్త్రములు నేయించబడెను.

ఈ దిగువ సూపర్‌వైజర్లు, అసిస్టెంటు ఇంజనీర్లుగా నియమింపబడిరి:—

టి. సి. కృష్ణరావు, ఎం. ఆర్. నారాయణస్వామి, బి. రంగనాథం, ఎన్. సత్యనారాయణ, బి. కేశవయ్యరుగార్లు.

సర్ సిరిల్ జోన్సుఉద్యోగవిరమణ

చెన్నపురి, మే 10 భారతప్రభుత్వ ఆర్థికశాఖా ప్రధాన కార్యదర్శి సర్ సిరిల్ జోన్స్‌కు ఏప్రిల్ 28 తేదినుంచి 2 సం॥ 4 మాసాలు సెలవు ఇచ్చిరి. తదనంతరం వారు ఉద్యోగం నుండి విరమించగలరు.

డి. డి. టి.

వెంట్రుకల-లోషన్‌తో ఒక్కసారి...

వెంట్రుకలను కడిగిన పేను, అప్పుడే గుడ్డనుండి కెలుకడిన పేను వీటిని నాశనపరచి మరి మూడు నెలలవరకు వీటి బాధ లేకుండ జేయును.

మద్రాసు ప్రెసిడెన్సీకి సోలు డిస్ట్రిబ్యూటర్లు

దాదా అండ్ కంపెనీ,

86, నైనియప్పనాయక్ వీధి,

పి. టి. మద్రాస్

మహోమ్ప్ పిల్సు

అసలైన దాంపత్యసౌఖ్యమునకు

"హానిలేకయే చురుకుగాను, గ్యారంటీగాను పనిచేయును. పిన్నలు పెద్దలుకూడ ఉపయోగింపవచ్చును. సంపూర్ణయౌవనమునకు పదిమాత్రలుగల ఒక పెట్టె చాలును. ఏ భుజములోనైన, యే సమయాన గూడ ఒక మోతాదు అయినప్పటికి అద్భుతంగా గుణమిచ్చును. "మహోమ్ప్ పిల్సు" అనగా - పేరొందిన డాక్టరు మహోమ్ప్ సైట్ పిల్సు - ఈవాడే తీసికొనుట ప్రారంభించి, నిండు యౌవనపు దాంపత్యసౌఖ్యము నెందుకు పొందకూడదు. ధర పెట్టె 1-కి రు. 10 పోస్టేజి ప్రత్యేకము. అందరు పెద్ద కెమిస్టులవద్ద దొరకును.

ఏజంట్లు: అప్పా అండ్ కో., 286, నైనాబజారురోడ్డు, మద్రాసు.

వెంటనే అమ్మకానికి:-

చాలా తక్కువధరలో హైగ్రేడ్ అమెరికన్ లూబ్రికేట్ ఆయిలూ, గ్రీజులూ, అమ్మబడును. పారిశ్రామిక పేత్తలకు, వాడుకదారులకు మంచి అవకాశము.

కమిషను పద్ధతిపై భారతదేశమంతటా ఏజంట్లు, కాన్వాసర్లు కావలయును. ధరలకు యితర వివరాలకు యీ క్రింది వారికి వ్రాయండి.

BHARAT PURCHASING COMPANY,

1, B, Nando Mullick Lane, CALCUTTA

Phone.-B. B. 3643 Gram -Content.

ఎప్పుడూ నలతగా ఉంటూండిన బిడ్డ-

వాటర్‌బరీస్ కాంపౌండ్

మీ మ్మలను మీ క్కలి ఆరోగ్యంగా వుంచును.

NAS/WBB

అవి మంచివి- అవే విల్సు



వేలము అమ్మకము

పైకుటిళ్లు, పూరిళ్లు, ఇంకా ఇతర ఉపయోగకరమైన కట్టడపు సామానులు గలిగిన డబ్ల్యు. డి. ఆస్తులు, డి. ఎ. డి., ఎల్. హెచ్. అండ్ డి. సర్వీసువారి ఇన్ స్ట్రక్షన్సు ప్రకారము యీనెల 13-వ తేది ఉదయము 11 గంటలకు కాచ్చేటి నగరములోని హాస్పిటల్ ఏరియా నద్ద గవర్నమెంటు వేలముదారు లైన చారి అండ్ కో., వారిచే వేలము వేయబడును.

కొండరు నోటీసు

వుతల్ పేట - నాయుడుపేట రోడ్డు 54/2-4 మైలువద్ద, కాళహస్తి దరిని స్వర్ణముఖి నదిపై వంతెనలో పాడయిన భాగమును తిరిగి కట్టుటకు టెండర్లు 15-5-47 తేది సాయంత్రం 8 గంటలవరకు చిత్తూరు డివిజనల్ ఇంజనీరు (హైవేస్) వారిచే తీసుకొనబడును.

కంట్రాక్టు విలువ సుమారు రు 95,000/-లు కంట్రాక్టును గురించిన మిగతా వివరాలు ఈ దినపత్రికవారి ఆఫీసులో ఏ పని రోజైనా వారి ఆఫీసు వేళలలో తెలుసుకొనవచ్చును.

(సం) పి. ఎల్. సుబ్రహ్మణ్యం, డివిజనల్ ఇంజనీరు, చిత్తూరు, 8-5-47.

అమ్మకము

మా వద్ద 22", 24", 25" సైజులు ఫిల్టరు ప్రెస్సులు, మెల్లర్లు, కొటాగుర్లు తయారుగా యున్నవి. కావలసినవారు ఈ క్రింది అడ్రసుకు వ్రాయగోరెదము.

ది నేషనల్ ఇంజనీరింగు వర్కుసు
చూడీ అప్పారావు, (ప్రొప్రయిటర్)
కాకినాడ.

కొండరు

ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే.
టింబర్ స్కాంటిల్లింగులు
సప్లయిచేయు నిమిత్తం
టెండర్లు
కోరబడుచున్నవి. కాపి 1 కి రు 3/-లు చొప్పున ఫారముల కొరకు పి. టి. మదరాసులోని చీఫ్ ఇంజనీరుగారికి దరఖాస్తుచేయండి. 3-6-47 తేదీవరకు టెండర్లు తీసుకొనబడును.

మీపిల్లలు జబ్బుగానుండి అవస్థపడు చున్నయెడల బి. సి. పి. డబ్ల్యు.
గ్రైప్ మిక్శ్చర్

దివ్యంగా పనిచేయును.
అజీర్ణము, పిత్తము, జంకవిరేచనములు, నంగుళుచ్చుకొలమున పాధారణము? గలవను జబ్బులు బగయిగా అన్నిటికీ కుదుర్చును.
BENGAL CHEMICAL
Calcutta Bombay
మంత్రి: ఎ. చేరాలు గొందర్ అండ్ కో
14. [illegible]

శ్రీ చిత్రకోట దమనాశక
వనమూలిక
ఉపయోగించి నిరాదరపడినవారు సైమూలిక ఒక్క హెచ్చాదు 3-6-47 తేది పౌర్ణమినాటరాత్రి. సేవించి. వెంటనే పుష్పపు పూర్తిగా వదులుచుండి. పిండిలోగాని, యుగ్రిసులోగాని కాలబ్రాయండి.
Manager.
SHRI CHITRAKUT DAMA NASAK
AYURVEDIC SEVA ASHRAM,
CHITRAKUT, (Banda)

ఆరోగ్యసుధ
సమస్త మేహ, ప్రమేహ, వాయువ్యాధులకు
తులము 1 కి రు 6-0-0 లు
స్త్రీ సుధ
స్త్రీలయొక్క సమస్త వ్యాధులకు
తులము 1 కి రు 4-0-0 లు
బాల సుధ
బాలురయొక్క సమస్త వ్యాధులకు
50 మాత్రలు రు 1-0-0
డాక్టర్ శ్రీపాదకృష్ణమూర్తి శాస్త్రి & సన్సు.
రాజమండ్రి. (M.S.M.R.Y.)

హైద్రాబాదులో హర్తాళం: సంక్షోభం

పోలీసు కాల్పులు: జననష్టం

హైద్రాబాదు, మే 9. నైజాము ప్రభుత్వపు ప్రచురణశాఖాధికారులు నేడు యిలా ప్రకటించారు: జయప్రకాశనారాయణగారిని నైజాంప్రభుత్వము వారు అరెస్టుచేసినందుకై హైద్రాబాదునందును, సికింద్రాబాదునందునుహర్తాళము జరుపవలసినదనియు దుకాణములు మూసివేయవలెననియు దుకాణదారులనుకోరుచు ప్రజోద్రేకకరములైన నినాదములు చేయుచు వాలంటిర్లుముఠాలుముఠాలుగా కత్తులుబల్లెములు చేతబట్టి పిధుల వెంట తిరుగుచుండిరి. హైద్రాబాదునగరంలోను సికింద్రాబాదులోను యీవిధముగా వాలంటీర్లు చేయుటవల్ల ప్రజాశాంతికి భంగం కలుగగలదని యెంచి పోలీసువారు జనాన్ని వెడలిపోవలసినదిగా కోరిరి. కానీ ప్రజలు చెప్పినమాట వినక పోలీసులపై రాళ్లు రువ్విరి. సికింద్రాబాదులో కింగ్సు వే మార్కెటున్ను మూసీనదిపైనున్ను హైద్రాబాదులో సుల్తానుబజారున్ను, బీగం బజారున్ను గొలిగూడమున్ను యీ సంక్షోభములకు ముఖ్యస్థానములు.

మే 8 తేదీని రఘునాథబజారులో జరుగవలసియుండిన మీటింగు జరుగ వీలులేదని నిషేధింపబడెను. కాని జనులు అచట సమావేశమై కేకలు వేయుచుండిరి. మేజస్ట్రేటు వచ్చి 144 సెక్షను అమలుపరచబడినదని ప్రకటించెను. జనులను వెడలిపొమ్మంటే వారు వెడలిపోలేదు. అంతట కన్నీటివాయువు ప్రయోగింపబడెను. కాని 144 సెకను ప్రకారమైన ఉత్తరువును ఉల్లంఘించుటకు రామకృష్ణరావువారు తమవెంట 5 గురిని తీసికొని సత్యాగ్రహము ప్రారంభించిరి. కొలది గంటలలోనే వారు అరెస్టుచేయబడిరి. పోలీసువారి డ్యూటీకి అడ్డమువచ్చినందుకై మరొక 7 మంది అరెస్టుచేయబడిరి.

సుల్తానుబజారులో గడియారగోపురం వద్ద ఎలెక్ట్రికు దీపాలు ధ్వంసం చేయబడెను. ఒక పోస్టాఫీసులోనికి జనులు చొరబడికాగ్రదలను తగులబెట్టిరి. కొందరుపోలీసువారికి గాయములయ్యెను. మే 9 వ తేదిని మాత్రము కొంత ప్రశాంతంగా ఉండి, స్త్రీలతోసహా 8 మంది సత్యాగ్రహులు అరెస్టుచేయబడిరి. నల్లగుట్ట ప్రాంతంలో హిందూ మహమ్మదీయ కలహములుజరిగి ఇందులో 4గురు మరణించిరి.

ప్రజాశాంతికి మిలిటరీ పటాలములు రప్పింపబడెను.

సికిందరాబాదులో ఇంకా సంఘటనలు:

హైదరాబాద్ (దక్కన్) మే 10 శ్రీ జైప్రకాశ్ నారాయణగారి అరెస్టువల్ల చెలరేగిన అశాంతి కొంత చల్లబడ్డది. అయితే అశాంతి ఎక్కువగాలేగిన ప్రాంతాలలో మాత్రం ఇంకా 145 వ సెక్షన్ (బ్రిటిషు ఇండియాలో 144 వ సెక్షన్ మాదిరిది) అమలులో వుంది. సుల్తాన్ బజార్ అంతా పోలీసుల కాపలా కాస్తున్నారు. ఆ బజారులోకి బండ్లు మొదలైనవాటిని పోనివ్వడంలేదు. శుక్రవారంనాడు దుకాణాలన్నీ మూసేవున్నాయి. అశాంతికి అకరమైన ప్రదేశాలలో సాయుధ పోలీసులు పహారా ఇస్తున్నారు. సైనిక దళాలుకూడా సమీకరించి వున్నాయి. నిన్న రాళ్లు రువ్వినందువల్ల చాలా బస్సులు దెబ్బతిన్నాయి. ఇవ్వాళ బస్సులు నిలిపివేశారు. నిన్నకష్టడీలో తీసుకొన్న ముగ్గురు కాంగ్రెసువారిని ఇవ్వాళ విడుదల చేశారు.

సికందరాబాదులో ఇవ్వాళ కూడా అక్కడక్కడ కొన్ని సంఘటనలు జరిగాయి. కొందరికి ప్రాణాపాయం, కొందరు గాయపడడం తటస్థించింది.

స్థితిగతులను గురించి ప్రమాదాలను గురించి అధికార ప్రకటన త్వరలో వెలువడుతుం దంటున్నారు.

నైజాము రాష్ట్రంలో రాజేంద్రప్రసాద్

హైదరాబాదు, (నైజాం) మే 8: డా॥ రాజేంద్ర ప్రసాదుగారును, సి. రాజగోపాలాచారిగారును ఢిల్లీనుంచి బెంగుళూరుకు మద్రాసుకు బయలుదేరి త్రోవలో హైదరాబాదు నగరమునందు విమానాశ్రయమువిద్ద స్వామి రామానంద తీర్థగారు వారిని కలిసికొనిరి. జయప్రకాశ నారాయణగారు నైజాము రాష్ట్రమునకు రాగా వారిని అరెస్టుచేసి పంపివేసిన విషయమును రామానంద తీర్థగారు వివరించి చెప్పిరి. నైజాము రాష్ట్రములోంచి రాజకీయ వ్యవహారపరిస్థితులను విశదపరచిరి.

జయప్రకాశ నారాయణగారు నైజాం రాష్ట్రములో అరెస్టు చేయబడినందుకై ప్రశాంతంగా నైజాము సంస్థానములో హర్తాళము చేయకపోవడగా హెచ్చరిస్తూ ఒక ప్రకటన చేసిరి. ఈ సందర్భములో రామానంద తీర్థగారు యిలా ప్రకటించారు.

సభలు సమావేశాలు

గుంటూరుజిల్లా కిసాన్ కాంగ్రెసు కార్యకర్తల సమావేశం ఈ 16 వ తేదీ సాయంత్రం 4 గంటకు గుంటూరులో తాలూకా కిసాన్ కాంగ్రెసు కార్యాలయంలో జరుగుతుంది.

గుంటూరుజిల్లా చేనేత కాంగ్రెసు కార్యకర్తల, తాలూకా గ్రామ చేనేత కాంగ్రెస్ సంఘాల అధ్యక్ష కార్యదర్శుల, చేనేత సహకార సంఘాల ప్రతినిధుల ప్రత్యేక సమావేశం ఈ 12 వ తేదీ ఉదయం 10 గం.కు తెనాలి శ్రీ వెంకటేశ్వర టాకీసులో జరుగుతుంది.

దక్షిణవిశాఖజిల్లా ప్రాథమికోపాధ్యాయుల మహాసభ ఈ 18 న విశాఖపట్నం టౌనుహాలులో జరుగుతుంది.

చెన్నరాష్ట్రి చేనేత సహకార సంఘం జనరల్ బాడీ మీటింగు పందర్భంలో, ప్రాథమిక సంఘాల ప్రతినిధుల మహాసభ ఈ 14 వ తేదీ మధ్యాహ్నం 2 గం.కు మద్రాసు పేపేరిలోని అప్పారావు గార్డెన్సులో జరుగుతుంది.

అమలాపురం విజ్ఞానసమితి
వార్షికసభ

ద్వితీయవార్షిక సారస్వతసభలు మే 10 నుండి నాల్గురోజులుజరుగును. ఆచార్య శ్రీ మామిడిపూడి వెంకటరంగయ్య శ్రీ పెద్దాడ రామస్వామి, శ్రీ తణికెళ్ల వీరభద్రుడు, శ్రీ పింగళి లక్ష్మీకాంతం, శ్రీ మారేమండ గామారావు మొదలగు ప్రముఖులు విచ్చేయుదురు.

నిడుబ్రోలుసంఘం నిరసన

నిడుబ్రోలు, మే 7: స్థానిక చేనేత సహకార సంఘంవారు ఈరోజున సమావేశమై చేనేత మజూరీల కంట్రోలుకు అసమ్మతి తెలుపుతూ, ప్రభుత్వం ఈ పద్ధతి మానుకోకపోతే సత్యాగ్రహం చేస్తామని తీర్మానించారు.

'స్క్రూ టేటర్'

నెల్లూరు, మే 8: ఈ వూరునుంచి 'స్క్రూ టేటర్' అనే ఇంగ్లీషు పక్షపత్రిక ప్రచురించడానికి శ్రీ పత్రి వెంకటసుబ్బారావుగారు జిల్లా మేజస్ట్రేటువద్ద డిక్లరేషన్ పొందారు. ఈ పత్రిక తొలి సంచిక ఈ నెలాఖరున వెలువడుతుంది. పి. ఎస్. ఆర్ ఆంజనేయులుగారు సంపాదకులు.

ఫిర్కా పరిశ్రమాభివృద్ధి ఉద్యోగాల రద్దు

చెన్నపురి, మే 10: కుటీరపరిశ్రమాభివృద్ధినిమిత్తం ప్రకాశం ప్రభుత్వం నియమించిన ఫిర్కా ఆఫీసర్ల ఉద్యోగాలను రద్దుచేయాలని ప్రస్తుత ప్రభుత్వం తీవ్రంగా ఆలోచిస్తున్నది. ఇప్పుడు 30 మంది ఆఫీసర్లున్నారు. వీరి కార్యాలయాలు ఫిర్కా డెవలప్ మెంటు ఆఫీసర్ల కు ఒప్పగించగలరట.

ప్రజా స్వాతంత్ర్యమును అరికట్టుటకు నైజాము ప్రభుత్వం నిర్ణయించినట్లుగా నున్నది. కనుక కొత్తగా ఏర్పడనున్న భారత యూనియను ప్రభుత్వములో నైజాము సంస్థానము చేరదలచుటలో లేదనుట కిది ముఖవుగా నున్నది. ప్రజలు హర్తాళమును ప్రశాంతంగా జరుపవలెను. ఇంకా కొలదిమాసాలలో మనము చేయవలసిన త్యాగము లనేకము గలవు. కనుక యిప్పుడు మాశక్తి సామర్థ్యములను వృథా చేయక ముందున్న పనులకొరకై నిగ్రహించి యుండవలెను.

ప్రకాశంపంతులుగారి అభిప్రాయం

రాజమండ్రి, మే 10: హైదరాబాదులో శ్రీ జైప్రకాశనారాయణగారి అరెస్టువిషయమై శ్రీటంగుటూరి ప్రకాశం పంతులుగారు ఇల్లా అన్నారు: హైదరాబాదు ప్రభుత్వం జైప్రకాశనారాయణగారిని అరెస్టుచేయడం, బొంబాయి పంపించివేయడం పొరపాటు. అతడు ప్రజలకు నిర్మాణాత్మక సందేశం ఇస్తున్న నాయకుడు. ఆసందేశం లేకపోతే ఏప్రజాప్రభుత్వమూ అభివృద్ధి నొందదనును, విడిపోయిన జాతీయోద్యమం విముక్తి పొందడమూ సాధ్యంకాదు. అతడు తాను నమ్మిన సిద్ధాంతాలను ఆచరణలో పెట్టడానికి దీక్షతో పనిచేస్తున్నవ్యక్తి. సామ్యవాదం విషయంలో ఆయనతో సరిపోలగల వారెవ్వరూ భారతదేశంలో లేరని గాంధిజీ ఒక పత్రికలో వ్రాశాడు.

అశాంతివల్ల కలిగిన నష్టం

మే 8 వ తేదీన ప్రారంభమైన అశాంతివల్ల ఇంతవరకూ 6 గురు చనిపోయారనీ, 25 మంది పోలీసులు గాయపడ్డారనీ, 393 మందిని అరెస్టు చేయడమైనదనీ ప్రభుత్వము ఒకప్రకటన చేసింది. హైదరాబాదు మామూలుస్థితికి వచ్చిందనీ, సికిందరాబాదు పరిస్థితి చాలావరకూ మెరుగు అయిందనీ ఆ ప్రకటనలో వుంది.

దేశవిభజన శోచనీయము

"న్యూ స్టేట్స్‌మన్ అండ్ నేషన్" సమీక్ష

లండన్, మే 9: "న్యూ స్టేట్స్‌మన్ అండ్ నేషన్" అనే వారపత్రిక నేడు ఇలా వ్రాసింది: భారతదేశ విభజన జరుగుతుంది అంటే ముస్లింలీగు వారు తప్ప అన్యులెవ్వరూ సంతోషించరు. కేవలం ఏదో ఒకానొక దేశానికి గాక, ఖండంలో ఉన్న దేశాలన్నింటినీ, దృష్టిలో ఉంచుకొని, పెద్ద ఎత్తున ఆర్థిక పథకాలు వేయవలసిన ఈ యుగంలో, దేశ విభజన అనేది చాలా అభివృద్ధి నిరోధకమైన విపరీతచర్య అనక తప్పదు.

ఈ ఉపఖండాన్ని రెండుగా చీల్చి రెండు ప్రత్యేక సేనలు ఏర్పాటు చేయడం వల్ల, దేశం ఇప్పటికంటె ఎక్కువ సురక్షితంగా ఉంటుందనడం దురవగాహంగా ఉన్నది. అంతరంగికంగా స్వేచ్ఛావాణిజ్యానికి ప్రతిబంధకాలు ఏర్పడినందువల్ల, దేశం ఇతోధికంగా విశ్వవ్యవహారం కాగల దనడం హాస్యాస్పదం. దేశ విభజనవల్ల కలిగే మేళ్లేమిటో ఎంత ఆలోచించినా అర్థంకాకుండా ఉన్నది.

అదీకాక దేశవిభజన ప్రక్రియ పాకిస్తాన్, హిందూస్తాన్ విభజనతో ముగుస్తుందనుకోడానికి వీలులేదు.

లీగు రాజ్యాంగ పరిషత్తును బహిష్కరించినందువల్ల, పరిషత్తు హోదా తగ్గిపోయింది. అయినే, ఉదారదృష్టిగలకొంత మంది సంస్థానాధిపతులుమాత్రం పరిషత్తుకు ప్రతినిధులను పంపారు. అధికసంఖ్యాకులు ఇప్పటికీ వెలుపలనే ఉన్నారు.

సంస్థానాధిపతులలో కొందరు తాము పరిషత్తులో చేరనవసరం లేదనీ, తాము స్వతంత్రులమైపోయినామని ఇంకా కొంతకాలంపాటు నటించటానికి ప్రయత్నించవచ్చును. కాని ఈ ఆట ఎక్కువ కాలం పాటు సాగదు."

భారతదేశానికి కష్టకాలం ముందుంది

స్పెక్టేటర్ వ్యాఖ్య

లండన్, మే 9: "స్పెక్టేటర్" భారత రాజకీయపరిస్థితిని సమీక్షిస్తూ, నేటిసంచికలో ఇలా వ్రాసింది:—నేటి నుంచి 1948 వ సంవత్సరం జూన్ వరకూ ఉన్న ఈ వ్యవధి భారతదేశానికి చాలా ప్రమాదభరితమైనకాలం. ఇప్పుడు జరుగుతున్న సంఘటనలన్నీ జిన్నాగారికి సుముఖంగా రూపొందిస్తున్నవి.

ఈ నిర్ణయాన్నే మంత్రివర్గానికి నివేదించడానికి లార్డుఇస్మే లండన్ వచ్చి ఉండటానికి నిస్సందేహం.

అయితే విభజన జరగాలి అని నిర్ణయించడానికీ, విభజన ఏ విధంగా జరగాలి అన్నవిషయం నిర్ణయించడానికి వ్యత్యాసం ఉన్నది. ముస్లింలీగు అభిప్రాయాలకు కాంగ్రెసు అభిప్రాయాలకు తీవ్రమైన వైరుధ్యం సంభవించి సంఘర్షణ జరిగే అవకాశం తోసుకుస్తోంది. కాంగ్రెసుపార్టీ ఇటీవల దేశవిభజన జరిగినా చింతపడకూడదని సుండె రాయిచేసుకున్నది. కాని రాష్ట్రవిభజన విషయంలో మాత్రం చివరికి లీగు కాంగ్రెసుకు లొంగిపోవడం తటస్థించవచ్చును.

బెంగాల్ విభజన

ఇండియా కార్యదర్శికి తంతి

న్యూఢిల్లీ, మే 9: బెంగాల్‌ను విభజించేపక్షంలో జనాభా మార్పిడికి వీలు చేయకలసిందని కోరుతూ నిమ్నజాతుల నాయకుడు పి. ఆర్. ఠాకూర్‌గారు ఇండియా కార్యదర్శికి తంతి ఇచ్చారు. తూర్పు బెంగాల్‌లో ముస్లింల క్రింద నిమ్నజాతులు కాపురం చేయలేరని ఈయన ఆతంతిలో తెలియజేశాడు.

హరిజనోద్ధరణ సమితి

చెన్నపురి, మే 10: మైలాపూరు స్లేట్ పురంలో హరిజనోద్ధరణ సమితి ప్రారంభోత్సవం జరుపుతూ శ్రీ బి. యస్. మూర్తిగారు యం. యల్. ఏ. హరిజనులు తాము నిమ్నజాతులనే దైన్యభావాన్ని తొలగించుకోవాలని చెప్పిరి.

భారతదేశానికి అనతికాలంలో స్వాతంత్ర్యం లభించనున్నది. కాని హరిజనులు ఇంకనూ ఆర్థిక సాంఘిక స్వాతంత్ర్యాలను సాధించుకోవలసి ఉన్నది. హరిజనులు ఇతరుల సహాయం నిమిత్తం వేచివుండరాదు. తమ ప్రస్తుత ఆధోగతిని గమనించి స్వయంకృషివల్ల ఆత్మోద్ధరణ సాధించాలి. హరిజనులందరూ ఏకంకావాలి. స్లేట్ పురంలోని హరిజనుల దుస్థితిని తొలగించుటకు కార్పొరేషన్ వారితోనూ ప్రభుత్వంతోనూ సంప్రదించి శ్రీ మూర్తిగారు తమకు చేతనైనంతవరకు చేయగలమని వాగ్దానమిచ్చిరి.

ఆలోచించదగినది

చుక్కలేని లివరు రక్తహీనత్వానికీ, ప్రమాదకరమైన వ్యాధులకీ కారణం అవుతుంది. లివరు గుండా ఎర్రని రక్తాణువులు ప్రవహించునపుడే లివర్జెన్ ప్రత్యక్షంగా పనిచేసి పరిశుభ్రపరచి శరీర నిర్మాణాన్నంతా ఆరోగ్యవంతంగా చేసుంది. లివర్జెన్— బుద్ధి బలానికీ—మంచి ఆరోగ్యానికీ పేర్కొంచ దగినది.
LIVERGEN.

పట్టణంలో అందరు చెప్పుకుంటున్నది
విజయరాఘవాచారిరోడ్డు
త్యాగరాయనగర్‌లో
ఐ. అండ్. ఐ.
ఎగ్జిబిషన్ గురించే
వచ్చి చూడండి.
* తక్కువ వెలలో ఆధునికమైన కాంక్రీటు గృహము.
* కొల్లాప్సిబుల్ ఫర్నిచరులో సరికొత్తడిజైన్లు
* * పోర్టబుల్ ఎలెక్ట్రిసిటీ జనరేటర్.
* అద్భుతమైన దేవాలయ ప్రవేశ ప్రదర్శనము.
ఇవి ఇంకా అనేకమైన విద్యావిషయిక ప్రదర్శనములు, విశోద కాలక్షేపాలు, టార్చర్ ఛాంబర్: డమ్మీహారర్సుడ్యాన్సు:
ఫీలింపో: ఎలెక్ట్రిక్ ట్రెయిన్: మ్యాజిక్:
సంగీతం: ఇంకా...ఇంకా!...
ప్రతిదినం సాయంత్రం 4 మొదలు 10 వరకు
ప్రవేశం 4 అణాలు.

యౌవ్వనశక్తిని తిరిగి సంపాదించండి

యౌవ్వనశక్తిని తిరిగి పొంది జీవిత సౌఖ్యం అనుభవించాలంటే ప్రఖ్యాత కాయకల్ప ప్రవీణులైన డాక్టర్ ఎ. జి. వాల్‌ను సంప్రదించండి. మీరుగాని, మీ వారుగాని నరముల దౌర్బల్యము, ఆరోగ్యభంగము, శక్తిక్షయము మొదలైన రోగాలవల్ల బాధపడుతుంటే వెంటనే బొంబే హాస్పిటల్ (మున్నడివద్ద) 1/71, బ్రాడ్వే, జి. టి మదరాసులోగాని, 232, హారన్ బీరోడ్డు, బొంబాయి 1, లోగాని, చికిత్సపొందండి. ఆదివారాల్లో ఉదయం 8 మొదలు 12 గంటలవరకున్ను మిగతా రోజుల్లో ఉదయం 8 మొదలు 12 గంటలవరకున్ను సాయంత్రం 5 మొదలు 7 గంటల వరకున్ను ఆస్పత్రి తెరచివుంటుంది. జవాబుకు తపాలు బిళ్లలు పంపవలయును.

భారత్ రైస్ మిల్
గృహపరిశ్రమలలో నూతనాధ్యాయము

గ్రామమే హిందూదేశమునకు ఆయువుపట్టు. అది పునరుద్ధరింపబడుటయే మన పురోభివృద్ధి! సూచన. గ్రామములలోని ప్రజలకు నేటికీకూడ చేతితో దంచుటయే ప్రధానముగా తెలియును. కాని భారత్ రైస్ మిల్లు, బియ్యమునకు పోనిచేయక చక్కని విధానములో వడ్లు దంచును.
పియ్యపు మరను గూర్చి కొన్ని నమ్మదగ్గ హంశములు
★ మరపట్టుటవలన బియ్యములోని బిటమినులు నష్టము చేయబడవు.
★ ఈ మర యితర ధాన్యమును కూడ, లోపలి ప్లేట్ల మార్పుతో చక్కగా విసరును. మార్పుదల ప్లేటులు సరసమయిన ధరలకు సప్లయిచేయబడును.
★ ఎనిమిది గంటలలో ఐదుబస్తాల ధాన్యము యిరవైమంది మనుష్యుల సహాయముతో దంపును.
★ దీని బరువు 120½ పౌనులు, ఎత్తు 2½ అడుగులు, స్వల్ప పెట్టుబడి లగ వ్యాపారమునకు, ప్రతియింటికి విక్కలి ఉపయోగము.
★ ఈ మర ప్రతిగ్రామములో ప్రతియింటిలోను వుండదగినది.
★ ఆర్డర్లు యిచ్చునపుడు 15 రూపాయలు అడ్వాన్సు పంపవలయును.
వివరములకు: ఆర్యన్ ఏజన్సీస్,
గాంధినగరము - బెజవాడ.

బలహీనము, నరముల బలహీనము
రక్తశోధి
మొదలగు వాటికి
Deschiens' syrup
నిరపాయ ఉపయోగించుము.
ఇది, ఆరోగ్యమును, బలము, నియ్యతగినదియు, 30,000 వైద్యులుపరిక్షకొనియున్నారు. డెస్కిన్సు, పారిస్ ఆను పూర్వము, గమనించుము. ఎక్కడను లభ్యము.

గవర్నమెంట్ ఆఫ్ ఇండియా
ముఖ్య ప్రకటన
డిస్పోజల్స్ పక్ష బులెటిన్

1947 సంవత్సరం ఏప్రిలు 2-వ తేదీన ప్రకటితమైన డైరెక్టరేట్-జనరల్ ఆఫ్ డిస్పోజల్స్‌వారి వాలుగడ కట్లాను సెం. యం. యం. హెచ్-ఇకే ఆ రకపులో ఆఖరు కట్లాను అవుతుంది. దానికి బదులు 1947 మే నెలలో డిస్పోజల్స్ పక్ష బులెటిన్ ఒకటి ప్రకటించబడుతుంది. నిరమైన తేదీ కొంతకాలం తరువాత ప్రకటించబడుతుంది.

డిస్పోజల్స్ పక్ష బులెటిన్‌లో ఉండే విషయాలు

1. టెండర్లు బహిరంగంగా తెరచి, ఉదహరించబడిన రిజర్వుధరకు సైన గరిష్ఠధర పెట్టినవారికి విక్రయించబడే మిగులు వస్తువుల పట్టికలు.
2. మొత్తం రాశిలో నిర్ణీతకాలయోక్కా, వివిధ పరిమాణాలయొక్కా ముఖ్యమైన వేలం అమ్మకాలకు, ప్రత్యేక అమ్మకాలకు సంబంధించిన ప్రకటన.
3. అమ్మకపు మరతులు, టెండర్ల పద్ధతి, టెండర్లకు అళుకు లేది.
4. మిగులు నిల్వలను కొనదలచినవారు తెలుసుకొనగోరే ఇతర భోగట్టా.

ధరకు పోటీ డిస్పోజల్స్ పక్ష బులెటిన్ పట్టికలో జాబితా చేయబడిన దందాదారులకు న్యూఢిల్లీలోని డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ డిస్పోజల్స్‌వారి హెడ్ క్వార్టర్స్ నుంచి పరపరా చెయ్యబడి తుంది.

అంతేగాక, కొద్దిపరులు న్యూఢిల్లీ బాంబే, కలకత్తా, లాహోరు, కాన్పూరు, మద్రాసు, కరాచీలలోని డైరెక్టరేట్-జనరల్ ఆఫ్ డిస్పోజల్స్‌వారి ఆఫీసులన్నిటిలోను అమ్మబడుతవి.

చందా వివరాలు ఆరు నెలలకు రు. 5 లు. ఈ మొత్తాన్ని ముందుగానే మని ఆర్డరు లేక పోస్టల్ ఆర్డర్ మూలముగా పంపవలెను. చెక్కులుగాని, పోస్టేజి స్టాంపులుగాని అంగీకరించబడవు. స్థానికంగా అమ్మబడే ప్రతి 1-కి ఖరీదు రు. 0-8-0.

ప్రతి పంచిక పరిమితమైన కాపీలుమాత్రమే ముద్రించబడునవి. అందువల్ల, చందాదారులు కానోరువా రందరు క్రింది కూపనును ఇంగ్లీషులో పూర్తిచేసి, అక్కడ ఉదహరించబడిన విలాసమునకు పంపవలెను.

పేదయువాకంపెనీకిగాని, వ్యాపార సంస్థకుగాని సంబంధించి ఉంటే, దానిపేరు ఉదహరించటం చాలా ముఖ్యం. ట్రేడ్ అసోసియేషన్‌లలో మెంబర్లుగా ఉన్న కంపెనీలకు చాలా విషయంలో వినియోగం లేదు.

COUPON
CUT HERE ..... CUT HERE
The Publicity Officer,
Directorate-General of Disposals,
Shahjahan Road, NEW DELHI.

Please enrol me as a subscriber for the Disposals Fortnightly Bulletin. Money Order No.————has been sent to you separately/Postal Order for Rs. 5/- is enclosed herewith, being my subscription for six months.

Name (in Block letters) .....
Representing Firms .....
Address (in Block letters) .....
Town (in Block letters) .....
Name of Trade Association or Chamber of Commerce .....

CUT HERE

Issued by Directorate-General of Disposals, Industries and Supplies Department, New Delhi.

అమెరికా అరువు కవులు పద్ధతి

తిరిగివీర్పాటుచేసేఅవకాశం

వాషింగ్టన్, మే 10 "వచ్చే 12 మాసాలలోగా," 'అరువుకవులు' పద్ధతి యేదో ఒక రూపంలో అమెరికాప్రభుత్వం తిరిగి అమలులోపెట్టాలని ఉంది, అని 'వాషింగ్టన్‌పోస్టు' అనేపత్రికలో యిన్వాళవాల్టర్ లీపమన్ అనే రచయిత వ్రాశాడు. అమెరికాప్రభుత్వాలు అనుసరించబోయే విధానాలనుగురించి గురితప్పకుండా జోస్యం చెప్పగలవాడనే ప్రతీతి లీపమన్‌కు ఉంది.

యూరోపియన్ జీవన ప్రమాణం త్వరలోనే మహాయుద్ధానికిముందు స్థితికి వచ్చినమైనా ప్రమాదం ఉన్నదని హెచ్చరిస్తూ "వచ్చే డిసెంబరులోగానో, తన 12 మాసాలుదాటకుండానో, అమెరికాప్రభుత్వం తన 'అరువుకవులు' పద్ధతిని యేదో ఒక రూపంలో తిరిగి నెలకొల్పి కొన్ని సంతృప్తికరమైనరకం, యేటికో 500 కోట్ల డాలర్లకు తక్కువకాకుండా అప్పులిస్తుంది" అని లీపమన్ సూచించాడు.

రెండురోజులక్రితం న్యూయార్కులో, అమెరికాప్రభుత్వ సహాయకార్యదర్శి డీన్ ఆచిసన్ చేసిన ప్రసంగాన్ని మూలస్థంభంగా తానవలంబించనున్న యీ అరువుకవులు కార్యక్రమాన్ని అమెరికా ప్రజానీకానికి తెలియడానికి ప్రభుత్వం తీసుకొన్న తొలిచర్యగా కనిపిస్తుంది.

విశ్వవ్యాప్తంగా డాలరు కొలతత్వరలోనే సంభవించనున్నదని యిక్కడ బాగా వ్యాపించిన అభిప్రాయాన్ని యీయన జోస్యం ధృవపరుస్తోంది. ఒక్కఫ్రాన్సు, బ్రిటనులలోనే గాక, యింతవరకు బాగా అభివృద్ధి పొందుతున్న దేశాలుగా పేరుపడిన స్వీడెన్, మెక్సికోలలో గూడా డాలరు కొలత బాగా యేర్పడ్డట్లు సూచనలు కానవస్తున్నాయి అమెరికా ఉత్పత్తిచేసి అందించగలవస్తువులను కొనుక్కోవడానికి వివిధదేశాలు నానాయిబ్బంది పడుతున్నాయని యనడానికి, ఒక్కవారంరోజుల్లోనే ఫెడరల్ బంగారు నిల్వలలో 15 కోట్ల డాలర్లు పెరుగుదలే నిదర్శనం.

లియాఖత్ ప్రకటన

(1 వ పేజీ తరువాయి)

దేశ విభజనగురించి లియాఖత్ అలీఖాన్‌గారు ఇలా ప్రకటించారు. భారతదేశంలోని అగ్రజాతులైన హిందువులూ, ముసిలీలూ వెరుపేరు జాతీయవాసములు ఉండాలనే సిద్ధాంతాన్ని అనుసరించే ముస్లింలీగ్ భారతదేశ విభజనను కోరుతూవుంది. రాష్ట్రవిభజన అలాంటి సిద్ధాంతాలను అనుసరించిఉందని చెప్పడానికి వీలు లేదు. భారతదేశం విభజన జరిగితే పంజాబ్ బెంగాల్ రాష్ట్రాల విభజనకూడా జరగాలని కాంగ్రెస్ కోరుతూవుంది. ఇందుకు అనుకూలంగా వారు చేస్తూఉన్న వాదం ఏమిటీఅంటే, ఆ రాష్ట్రాల్లో ఉన్నట్టి అల్ప సంఖ్యాక వర్గాలకు రాష్ట్ర ప్రభుత్వాలవల్ల న్యాయం జరగదనే భయం ఆ అల్ప సంఖ్యాకులకు ఉన్నదని, ఆ లెక్కనైతే హిందువులు అధిక సంఖ్యాకులుగా ఉన్నే రాష్ట్రాలన్నిటినీకూడా విభజించి వేయాలి. ఆయా రాష్ట్రాల్లో ముస్లింలు సురక్షితంగా ఉంటానికి ప్రత్యేకావాసాలను ఏర్పాటుచేయాలి. అధిక సంఖ్యాకులవల్ల ప్రమాదంరాగల అవకాశాలు హిందువుల రాష్ట్రాల్లోనే ఎక్కువగా ఉన్నవి. గతాన వంవల్ల ఇదిబుజువైంది. పంజాబ్ బెంగాల్ విభజన ఏ విధంగానూ సమర్థయింకాగు. ముస్లింలు ఇట్టి విభజనను అంగీకరింపరు. ఈ విధంగా విభజనే జరిగితే నిరంతరకలహములకు నిత్యసంఘర్షణలకు బీజములు పడినట్లే భావించాలి. హిందుస్థాన్, పాకిస్థాన్ రాజ్యాలమధ్య విశ్వాసాలు పెరిగిపోతవి.

"కాంగ్రెస్‌వారు బెంగాల్, పంజాబ్ విభజనకోరికను ఉపసంహరించుకోవలసేలు. హిందువులూ, ముస్లింలూ భాగాలు పంచుకోక తప్పదు. అలాంటప్పుడు భాయిభాయిగా ఎవరిదారి వారు చూసుకోవడం చాలా మంచిది. అప్పుడు రెండు రాజ్యాలకు గొప్ప భిన్నవ్యత్యాసం ఉండగలదు. అలాగాక ఏకోతగాదాపడి భాగాలు పంచుకోవడం జరిగితే రెండురాజ్యాలకూ పాతుకుదనం, స్నేహసంబంధం ఏర్పడడం సాధ్యంగాదు.

"దేశవిభజన కష్టాలతోకూడుకొన్న వ్యవహారం అన్నారు పటేలుగారు. కష్టాలు లేని ఎవ్వరూ అనలేరు కాని విభజన చేయడానికి వీలుంది. విభజన జరిగితీరాలి. దేశపు జనాలో ఉన్న ఇబ్బందులను ఎక్కువ చేయడానికి కాంగ్రెసువారు పంజాబ్ బెంగాల్ విభజనను కోరుతూ ఉన్నారు అనిఅనుకోకుండా ఉండలేకపోతున్నాను. ఈ విధంగా రాష్ట్రవిభజనను కోరుటవల్ల బలహీనభారతశాఖాన్ని స్థాపించగలం అని కాంగ్రెస్‌వారు అనుకొంటూఉంటేవారు కేవలం భ్రమపడుతున్నారనే చెప్పాలి"

బెంగాలు విభజన విషయం

గాంధీజీతో రాష్ట్రనాయకుల చర్చలు

కలకత్తా, మే 10 నగరంలో చల్లారిపోయిన మతకలహాలు పునఃప్రజ్వలింపకుండానికి గల హేతువు లేమిటో ఆవిష్కరించడమే గాంధీమహాత్ముని ఆగమనంయొక్క ముఖ్యోద్దేశమై యున్నప్పటికీ, ఆయన ఇక్కడ ఉండే నాలుగురోజులూ బెంగాలు రాష్ట్రవిభజన సమస్య గురించికూడా అగ్రనాయకులు గాంధీజీతో అవిరామంగా చర్చలు జరుపుతారని తెలుస్తున్నది. ఇక్కడి కాంగ్రెసు అనుయాయులలో కొందరు రాష్ట్రవిభజనకు ముఖ్య విరోధి అయిన శరచ్చంద్రబోసుగారు నిన్న గాంధీజీతో రెండు పర్యాయములు సమావేశమైనారు; శరత్‌బోసు గాంధీజీని ఇంకా అనేక పర్యాయాలు కలుసుకోవచ్చును.

బెంగాలులోని వివిధప్రాంతాలు ఆర్థికంగా పరస్పరాశ్రితమైనవనీ, రాష్ట్రప్రజలందరికీ గౌరవమైన సాంస్కృతిక భాషాసౌధర్యం ఉన్నదనీ, కాబట్టి బెంగాలు అఖండత్వాన్ని కాపాడడం ప్రజల శ్రేయస్సుదృష్ట్యా అత్యావశ్యకమనీ, శరత్‌బోసుగారు గాంధీజీకి విన్నవించారని తెలుస్తున్నది.

బెంగాలురాష్ట్ర కాంగ్రెసు కమిటీ కార్యదర్శియైన కాళీపద ముఖర్జీగారు గాంధీజీవద్దకు ఒక రాయబార వర్గాన్ని తీసుకొనివెళ్లారు.

రాష్ట్రకాంగ్రెసు కమిటీకి విభజన సంతోషదాయకమైన విషయంకాదనీ, కాని దేశవిభజన అనివార్యమైతే బెంగాలురాష్ట్రంలో కనీసం ఒకభాగమైనా భారతసమితిలో చేరడానికి వీలుంటుందనే ఉద్దేశ్యంతో తాము రాష్ట్రవిభజన జరగాలని అడుగుతున్నామనీ, కాళీపద ముఖర్జీగారు అన్నారు.

బెంగాలు ప్రధాని సుహ్రావర్దీ లేదు గాంధీజీని సందర్శించవచ్చును. గాంధీజీని ఇంకా మరికొంతమంది రాష్ట్ర ముస్లింలీగు నాయకులుకూడా కలుసుకోవచ్చునని అనుకుంటున్నారు. రాష్ట్ర ముస్లింలీగు మాజీ కార్యదర్శి అయిన-అబ్దుల్ హాషిమ్‌గారి నాయకత్వాన ముగ్గురు లీగ్లు సైనిక లీగేతర నాయకులను కొందర్ని కలుసుకొని బెంగాలులో మత సమస్యా పరిష్కారానికి అప్పుడే ఒక ప్రతిపాదనకూడా చేశారు.

రాష్ట్ర పరిపాలనలో ముస్లింలకు 50 పాళ్లు, హిందువులకు 50 పాళ్లు భాగస్వామ్యం ఉండాలని ఈ ప్రతిపాదనలో సూచించబడినదట. పైన చెప్పిన ముగ్గురు లీగర్లు తమ ప్రతిపాదనను గాంధీజీకికూడా నివేదించడానికి సమయం కోసం వేచి ఉన్నారని తెలుస్తున్నది

(యు. పి ఐ)

సోషలిస్టు రిపబ్లిక్కుల స్థాపనకు శరత్‌బోస్ పథకం

బెంగాలు రాష్ట్రముయొక్క భవిష్యద్రాజ్యాంగముగురించిన్నీ, భవిష్యత్ ప్రభుత్వముగురించిన్నీ, శరచ్చంద్రబోసుగారు గాంధీజీతో నిన్న చర్చించారని తెలుస్తున్నది. శరచ్చంద్రబోసుగారు బెంగాలురాష్ట్ర భవిష్యత్ పరిపాలనకు వేసిన పథకానికి, రాష్ట్రంలోని హిందువులూ ముస్లింలూ ఏక జాతీయులన్నదే ప్రాతిపదికలనీ, రాజకీయాలలో మత ప్రసక్తి ఉండకూడదనీ, ఈ రెండు అంశాలు తప్ప పథకంలోని మిగతా వివరాలేవీ ఇంకా వెలువడలేదు.

మతపక్షపాతంతో ఏర్పడిన మంత్రివర్గం మత కలహాలను ఆపుచేయలేదనీ, కాబట్టి మత విచక్షణలేని బెంగాలీ ప్రభుత్వాన్ని నిర్వహించవలెననీ, బోసుగారి అభిప్రాయం అయి ఉన్నట్లు తెలుస్తున్నది.

ప్రజాసేవకు యేర్పరచబడి ఉన్న ఉద్యోగ శాఖలలోకి అన్యరాష్ట్రీయులను దిగుమతిచేయడం నిరమించకపోతే మత వైషమ్యం ఇంకా ఉగ్రతం అవుతుందని ఆయన అభిప్రాయం.

బెంగాలు రాజకీయ పరిస్థితి గురించిన్నీ, మత సంఘర్షణలను రూపుమాపి శాంతిసాధనకై అయిలజరపవలసిన చర్యల గురించీ, బోసుగారు గత జనవరినుంచీ, అనేకమంది హిందూ ముస్లిం నాయకులతో నిరంతరంగా చర్చలు జరుపుతూ వచ్చారు. జనవరి మాసాంతాన మాజీ ఆజాద్‌హిందు సైనికులకున్నూ, ఆఫీసర్లకున్నూ జరిగిన ఒక విందులో శరచ్చంద్రబోసుగారు ఉపన్యసిస్తూ, రాష్ట్రాలలో సోషలిస్టు రిపబ్లిక్కులు స్థాపించి, ఈ సోషలిస్టు రిపబ్లిక్కులన్నింటినీ కేంద్రీకరించి ఒక యూనియన్ ఏర్పాటు చేయడమే తన ఆశయమని వెనక ఒక పర్యాయం ప్రకటించారు.

లీగ్ నాయకుని సంభాషణ

కలకత్తా, మే 10 బెంగాలు రాష్ట్ర ముసిలీగు మాజీ కార్యదర్శి అయిన అబ్దుల్ హాషీమ్ ఇవాళ గాంధీమహాత్ముని సోదేపూర్ ఆశ్రమంలో సందర్శించాడు వీరి సమావేశం జరుగుతుండగా శరచ్చంద్రబోసుగారుకూడా అక్కడే ఉన్నారు.

హాషీమ్‌గారు గాంధీజీతో జరిపిన ఈ సమావేశం రాజకీయ వర్గాలలో చాలా సంచలనం కలిగించింది బెంగాలు "రాజకీయ వాతావరణం" గురించిన్నీ, రాష్ట్రంలో ముస్లింలను హిందువులను ఐక్యపరచడానికిగల అవకాశమూ, అందుకు జరపవలసిన చర్యలూ ఇత్యాది విషయాల గురించి ఈ సమావేశంలో చర్చ జరిగిందని తెలుస్తున్నది.

"ఐక్య, సర్వ స్వతంత్ర" బెంగాలు రాష్ట్రాన్ని సృజించడము అవసరమనీ హిందూవులూ ముస్లింలూ రాజకీయాధికారమునూ ఆర్థికహక్కులనూ చేరిసగంగా అనుభవించాలని వెనుక సి. ఆర్. దాస్ కావించిన ప్రతిపాదనమును ప్రాతిపదికగా పెట్టుకొని ఒడంబడిక సాధించాలనీ హాషీమ్‌గారు ఇటీవలచేసిన ఒక ప్రకటనలో ఉగ్గాటించారు.

బ్రిటిష్ పథకం

(1-వ పేజీ తరువాయి)

తుంది. రాష్ట్రవిభజన విషయంలో గాంధీజీ స్వయంగా బెంగాల్ నాయకులతో సంప్రతింపులు జరుపుతూ ఉన్నారు వైస్రాయి పథకంలో ఈ విభజన ఒక ప్రధానాంశం గనుక, గాంధీజీ అభిప్రాయాలను తెలుసుకొనిన మీదటగానే కాంగ్రెస్ కార్యవర్గం ఇందు విషయమై ఒక నిర్ణయానికిరాదు.

వైస్రాయి అధికారదత్తతకు తయారు చేసిన పథకాన్ని బ్రిటిషు ప్రభుత్వం అంగీకరించినట్లు విశ్వసనీయవర్గాలద్వారా తెలుస్తున్నది. లార్డ్ ఇస్మే కృతకృత్యుడైనాడు గనుక వైస్రాయి లండన్ వెళ్లవలసిన అవసరం కలగలేదు. వైస్రాయి పథకంలో దేశవిభజన సూత్రాన్ని అంగీకరించి, తదనుసరణంగా తక్షణం రెండు మంత్రివర్గాలను ఏర్పాటు చేయడం అన్నదే ముఖ్యవిషయం ఈ పథకం వివరాలను కూడా నేను లోగడ తెలిపి ఉన్నాను (ఆంధ్రపత్రిక మే 3 వ తేదీ సంచికలో ప్రకటింపబడినది)

పంజాబ్, బెంగాల్ రాష్ట్రాల విభజించమనూ, భారతదేశాన్ని పాకిస్తాన్, హిందూస్థాన్‌లుగా విభజించివేయడం, ఆ ప్రకారముగా ప్రత్యేకరాజ్యముల సరిహద్దులనిర్ణయించడానికి ఒకసరిహద్దు విచారణసంఘాన్ని నియమించడం అన్నది భారతసమస్య స్థిరపరిష్కారానికి లార్డ్ మౌంట్‌బాటను తయారుచేసిన పథకం. కనుక అధికారదత్తతకూడా ఆప్రకారంగానే జరగాల్సిఉంటుంది. బ్రిటిషుప్రభుత్వం తీర్పుప్రకటింపబడగానే పంజాబులోనూ, బెంగాల్‌లోనూ, ప్రాంతీయ మంత్రివర్గాలు ఏర్పాటు అవుతవి. అధికారదత్తత పూర్తిఅయ్యేవరకూ గవర్నరు మాత్రం రాష్ట్రానికంతకూ చేరి ఒక్కడే ఉంటాడు. ఈ ప్రకారంగా రాష్ట్ర పరిపాలన సాగుతూనేఉంటుంది. సరిహద్దు సంఘం పరిహద్దులనిర్ణయించిన తరువాత పూర్తి విభజన జరుగుతుంది

భారతదేశం విషయంలోనూ అలాగే జరుగుతుంది. కేంద్రంలో రెండుమంత్రి వర్గాలను ఏర్పాటుచేస్తారు ఒకమంత్రి వర్గం హిందూరాష్ట్రములకు సంబంధించి, మరొకమంత్రివర్గం ముస్లిరాష్ట్రాలకు సంబంధించిఉన్న వ్యవహారాలను చూస్తూ ఉంటుంది. మధ్యస్థకాలంలో వైదేశిక రక్షణ రవాణావ్యవహారాలనూ, ఆర్థికవిషయాలనూ ఈ మంత్రివర్గాలు ఉమ్మడిగా చూస్తూఉంటవి. ఈ విధానంగాని వచ్చే పన్నెండుమాసాల్లోనూ తృప్తికరంగా పనిచేస్తే బ్రిటిషుమంత్రివర్గం మే 16 రేదీ పథకాన్ని అనుసరించి భారత యూనియన్‌ను ఏర్పాటు చేయవచ్చును.

ఇంక సంస్థానాల విషయంలో హిందూసంస్థానాలు యావత్తూ బ్రిటిషు ప్రభుత్వప్రకటన వెలువడగానే రాజ్యాంగ పరిషత్తులో చేరవచ్చును. పాకిస్తాన్ రాష్ట్ర రాజ్యాంగాన్ని తయారుచేయడానికి మరొక రాజ్యాంగపరిషత్తును ఏర్పాటుచేయడం అనివార్యం అయింది. కొన్ని ముస్లిం సంస్థానాలు అప్పుడు ఈరాజ్యాంగ పరిషత్తులో చేరవచ్చును.

మే 17 తేదీన రాజ్యాంగమునకు సంబంధించిన బ్రిటిషు ప్రభుత్వ ప్రకటన వెలువడగానే తిరువాన్కూర్, మైసూరు సంస్థానాలు పరిషత్తులో చేరునని విషయజ్ఞులు భావిస్తున్నారు.

ఢిల్లీలో మే 16 వ తేదీన కార్యవర్గ అత్యవసర సమావేశం

న్యూఢిల్లీ, మే 10: ఢిల్లీలో కాంగ్రెసు కార్యవర్గ అత్యవసర సమావేశం మే 16 వ తేదీన ప్రారంభమై కొన్ని రోజులపాటు జరుగుతుందని రాష్ట్రపతి ఆచార్య కృపలానిగారు నేడు ప్రకటిస్తున్నారు. సమావేశం ప్రారంభమయేటైము, జరిగేచోటు దరిమిలాను ప్రకటింపబడుతుంది

తపాలాద్వారా సభ్యులకీ వర్తమానం పంపాలంటే అందక పోవచ్చును. అందుచేత నోటీసు అందనివారు కూడా ఈ పత్రికా ప్రకటనకే ఆహ్వానంగా ఎంచి సమావేశానికి హాజరుకావలసిందని విజ్ఞప్తి చేస్తున్నాను."

బ్రిటిషు మంత్రివర్గంతో లార్డ్ ఇస్మే ఆఖరి సంప్రతింపులు

లండన్, మే 10 రాయిటర్ రాజకీయవిలేఖరి ఫ్రేజర్ బైటన్ ఇలా వ్రాస్తున్నాడు —

వైస్రాయిచేత ఆఫ్‌స్టాఫ్ అయిన జనరల్ లార్డు ఇస్మే లండన్‌నుంచి బుధవారంనాడుగాని, ఇది అసాధ్యమైతే, అధమపక్షం గురువారం వాడైనాగాని న్యూఢిల్లీకి బయలుదేరివెళ్లాలని ఉద్దేశిస్తున్నట్లు తాజాగా తెలియవచ్చింది. కాబట్టి, బ్రిటిషుమంత్రివర్గం ఈలోగా ఒక సంపూర్ణ సమావేశంజరిపి భారతరాజ్యాంగ పరిస్థితి పైలార్డు మౌంట్‌బాటెన్ పంపిన నివేదికమీద తమకు కలిగిన అభిప్రాయాలనూ, రాజప్రతినిధికి చెప్పవలసిన ఇంకా ఇతర విషయాలను ఆఖరిసారి లార్డుఇస్మేకు అధికారిత్వాన్ని తెలియజేయవలసిఉంటుంది కాని లార్డు ఇస్మే ఇప్పుడు న్యూఢిల్లీకి సాధ్యమైనంత తత్వరలో ప్రయాణం కట్టాలని అనుకుంటున్నాడు కాబట్టి, బ్రిటిషు మంత్రివర్గ సంపూర్ణ సమావేశం అనుకున్నతొందరుగా ముందుగానే, అనగా సోమవారంనాడో మంగళవారంనాడు జరగవచ్చును.

అయితే వైస్రాయిచెప్పిన భేదీలేవి ఖాయం కావు. లార్డు ఇస్మేకూ భారతీయస్వవిషయ నిపుణులకు లండన్లో ఇప్పుడు ఇంకా జరగవలసియున్న సంభాషణలమీద ఈ ఏర్పాట్లన్నీ ఆధారపడి ఉంటవి సంభాషణలకూడా ఇంకా ఒక నిశ్చితస్థితికి రాలేదని తెలుస్తున్నది. ఆదివారంనాడు మంత్రివర్గానికి లార్డు ఇస్మేకూ సమావేశం జరుగుతుందని ప్రకటన ఏదీ వెలువడలేదు అయితే సోమవారంనాడు మధ్యాహ్నం ప్రధాని క్లెమెంట్ ఆట్లీ అధ్యక్షతను లార్డు లిస్టోవెల్, సర్ స్టాఫర్డు క్రిప్సు, ఏ వి అలెగ్జాండర్ గారల సమావేశం ఒకటి జరుగుతుందని తెలియవచ్చింది. లార్డు ఇస్మేలండన్ వచ్చినతర్వాత ఇక్కడి ప్రారంభమైన అమాత్య ఉపసంఘంసమావేశపరంపరలో, సోమవారంనాడు జరగనున్న ఈ సమావేశమే అత్యంత ప్రధానమైదిగా పరిణమించవచ్చును. చర్చల పర్యవసానం ఏమవుతుంది అన్నవిషయమై జోస్యంచెప్పడానికి అభిజ్ఞులుకూడా ఇప్పటికీ వెనకాడుతున్నారు. అయితే రెండు విషయాలుమాత్రం నిస్సందేహం. ఒకటి, దేశముయొక్క అంతరంగిక పరిస్థితిని పట్టిన్నీ, కాలవ్యవధి ఎక్కువ లేకపోవడం గురించిన్నీ, భారతదేశం బ్రిటన్ నుండి అధికారమును ఏ విధంగా ఏపద్ధతిన అప్పగింత పెట్టుకోవాలి అన్న విషయాన్ని నిర్ణయించుకోవలసిన తరుణం తటుముకొని వస్తోంది. ఈ విషయంలో ఇక ఎక్కువ కాలహరణం చేయడానికి వీల్లులేదు. ఇక రెండోవిషయం ఏమిటంటే, నూతన రాజప్రతినిధి తాను న్యూఢిల్లీవెళ్లి ఇంకా 7 వారాలు అయినా కాకమునుపే ఈ నివేదిక తయారుచేశాడు కాబట్టి, రాజప్రతినిధి పరిస్థితి చూచీమాడడంతోనే తనకు కలిగిన అభిప్రాయాలు తప్ప అంత్య నిర్ణయాలేవి ఈ నివేదికలో పొందుపరచి ఉండడానికి అవకాశంలేదు; అందువల్ల రాజప్రతినిధి నివేదికను నడమంత్రపు నివేదికగామాత్రమే పరిగణించవలసి ఉంటుంది.

కాని, ఇక రోజు జరుగబోయిన కొద్దీ ఆలస్యం అమృతవిషం అన్నసామెత సార్థకంఅవడానికి ఎక్కువ అవకాశం ఏర్పడుతుంది. కాబట్టి ఇట్టిపరిస్థితిలో దేశవిభజన సమస్యకు వెనకటికంటె ఎక్కువ ప్రాధాన్యం రావచ్చును.

కాని విశ్వభారతదేశానికికంటె విభక్త భారతదేశానికి అధికారాన్ని దత్తతచేయడమే క్లిష్టతరం; అందుచేత అమాత్యత్రయ పథకం అమలులోకిరావ్వే అవకాశంలేదని అందరూ పూర్తిగా ఆశవదులుకుంటేనే తప్ప, ఆ పథకాన్ని పరిత్యజించడం జరగదని చెప్పవచ్చును.

మే 18, 19 లలో లీగ్ కార్యవర్గ సమావేశం

న్యూఢిల్లీ, మే 11. అఖిలభారత ముస్లింలీగు కార్యవర్గ అత్యవసరసమావేశం మే 18 వ తేదీన 19 తేదీన జరుగుతుందని ప్రధాన కార్యదర్శి లియాఖత్ అలీఖాన్ ప్రకటించాడు.

రెడ్‌హిల్స్ మిలిటరీప్రాంతం కార్పొరేషనుకువశం

చెన్నపురి మే 10 రెడ్‌హిల్స్‌లోని డాక్‌బంగళాను, ఇతరగృహాన్ని మద్రాసు కార్పొరేషన్‌కు ఒప్పగించుటకు అనుమతించబడినట్లు మిలిటరీ శాఖవారు మేయరుకు తెలియపర్చిరి. ఈ రెండు భవనాలు మిలిటరీవారి అధీనంలో ఉన్నంతకాలం చెన్నపురి పంపులలో వస్తున్న నీళ్లతో కల్మషం కలిసివస్తోందట.

బెంగాల్ విభజనకు మహాత్ముని ప్రాతికూల్యము

ప్రార్థన సభలో ఉద్ఘాటన

కలకత్తా, మే 10 నేడు గాంధిమహాత్ముడు సోదేపూరు ఆశ్రమములో ప్రార్థనానంతర సభయం దుపన్యసించుచు తన్నడిగిన రెండు ప్రశ్నలకు సమాధాన మొసంగెను. హిందూ మహమ్మదీయ వైషమ్యము నానాటికి పెరుగుచున్నట్లు కనిపించుచుండుటచేత ఉభయులు విశ్రులసట సాధ్యమా? అనునది మొదటి ప్రశ్న. ఈ ప్రశ్నకు ఆయన యిట్లు సమాధాన మొసంగెను. "ఈ శత్రుత్వము శాశ్వతముగా నుండజాలదు హిందువులు, మహమ్మదీయులు సోదరులు. తాత్కాలికముగా వెర్రెత్తిరప్పటికి వారు సోదరులుగా నుండవలెను కాని యిరువురు స్వకీయులు శాశ్వతముగా శత్రువులుగా నుండుటలేదు వారిరువురు నుండుటకు సాధ్యమును. ఇట్లు జరుగదని నేను ఆశించుచున్నాను ఇటు జరిగిన యెడల భారతదేశములో రెండు మతములను భూస్థాపితము గావించిన వారవగుదుము తుచ్ఛ, అల్పప్రయోజనమునకై మన స్వాతంత్ర్యమును అమ్ముకొన్నవారమగుదుము.

రెండవ ప్రశ్న హిందువుల అభిప్రాయము బెంగాల్ విభజనపట్ల యెక్కువ సుముఖముగనున్నతరి తద్విభజనమును వారింపవీలగునా? ఈ ప్రశ్నకు సమాధాన మొసంగుచు మహాత్ముడిట్లనెను." ఈ అభిప్రాయమెంత బలీయమైనదో నేను గ్రహించుచున్నాను అందుపై ఒక అభిప్రాయమును ప్రకటింపల స్థితిలో నేనున్నాను. కాని ఒక్క విషయము మాత్రము నేను నిశ్చయముగా చెప్పగలను. విభజన జరిగినయెడల అందుకు ముస్లిమ్ మెజారిటీ, అధికారమునందున్న ముస్లిమ్ ప్రభుత్వము బాధ్యులుగా నుందురు. నేనే బెంగాల్ ప్రధానినైనయెడల గతమును మరచిపోవలసినదని నా సోదరులను వేడికొందును 'మీరలేనే నేనుగూడ బెంగాల్ దేశస్థుడను. మతభేదములవల్ల మనము వేరైపోదాలమా' అని నేను వారితో చెప్పెదను. మనము, వారు ఒకే భాష మాట్లాడుచున్నాము. ఒకేవిజ్ఞానమునకు, సంస్కృతికి వారసులమై యున్నాము. బెంగాలీ గొప్పతనము జూచి ఉభయులు గర్వించదురుగు. బెంగాలు బెంగాలే; పంజాబుగాని, బొంబాయిగాని, మరే రాష్ట్రముగానికాదు ప్రధాని ఈ వైఖరి నవలంబింపగలిగినయెడల నేను ఆయనతో కలిసి గ్రామగ్రామమునకు వెళ్లి హిందూముస్లిములకు నచ్చజెప్పగలను. అప్పుడు బెంగాల్ ఐక్యతకు ప్రతికూలుడుగా నుండువాడు ఒక్కడుగూడ నుండడని నేను ధైర్యముగా చెప్పగలను బెంగాలు ఐక్యతకే హిందువులను, మహమ్మదీయులను అప్రతిమాన ధైర్యసాహసములతో పోరాడి, లార్డు కర్జన్‌వంటి శక్తిసంపన్నుడగు రాజప్రతినిధి స్థిరీకరించిన విభజనమును వమ్ముచేసి నేనే సుహృద్వర్తినైనయెడల నా దేహమును మెరట ముక్కచుక్కలుగా చేసి తరువాత బెంగాలును విభజింపవలసినదని హిందువులతో చెప్పెదను బెంగాల్‌యెడలను, బంగాళీలయెడలను (వారు హిందువులైననుసరే మహమ్మదీయులైననుసరే) నాకుయిట్టి అచంచలమగుప్రేమయున్నయెడల ఆప్రేమ అతికర్కశపాషాణ సదృశమగు హిందువుల హృదయములను సైతము కరగించును. హిందువులకు వ్యాకులము కలిగించినది వారి భయము, అనుమానమగుటచే యిట్టి ప్రేమ వారి హృదయములను కరిగించును. నేను విన్నదంతయు నిజమేయైనయెడల నేను నవకాళీని, కలకత్తాను సైతము యెన్నటికి మరువజాలను. బీహారునందలి మహమ్మదీయుల మానసములుగూడ యిట్టి భయము, అనుమానముచేతను గ్రస్తమైయున్నవి. మహమ్మదీయుల భయమును, అనుమానమును తొలగించవలెనని బీహారు హిందువులనుకోర నేను సంకల్పింపలేదు. ప్రేమయొక్క అమోఘశక్తియందు నాకు దృఢవిశ్వాసము కలదు ప్రేమకు జాతి, రంగు, మత, కుల వినక్షణములేవు. ఈ సమ్మేళనములో కాయిదేఆజామ్ జిన్నా బలీయమగు భాగస్వామిగా నున్నందుకు నేను సంతోషించుచున్నాను. ఈ విషయము రహస్యముకాదు.

(అ. ప్రె)

పండరిపుర ఆలయ హరిజన ప్రవేశం

పండరిపూరు, మే 10 పండరిపూరులోని విఠోబా ఆలయంలోనికి హరిజనులు ప్రవేశించుటకు అర్హతకలదని జిల్లాకోర్టు ఆర్డరును 1938 సంవత్సరపు దేవాలయ ప్రవేశ చట్టములోని 3 సెక్షను ప్రకారంగాపాసగుటకు, బద్వేకమిటీవారు తమ వ్యవహార చర్యలను జరుపుటకు ఏకగ్రీవంగా నిర్ణయించిరి.

కొరియాలో జాతీయ ప్రభుత్వం

మార్షల్‌కు మాలటాఫ్ లేఖ

మాస్కో, మే 10

కొరియా సమస్యకు సంబంధించి జార్జి మార్షల్ వ్రాసిన లేఖకు మాలటోవ్ పంపిన సమాధానాన్ని సోవియట్ కమ్యూనిస్టు పత్రిక ప్రావ్దా యివ్వాళ ప్రచురించింది. కొరియాలో తాత్కాలిక జాతీయప్రభుత్వాన్ని స్థాపించే సమయంలో, అక్కడి జాతీయప్రజాస్వామిక పక్షాలను రూసో-అమెరికన్ సంయుక్తసంఘం సమాలోచించాలని కోరుతూ సోవియట్ మరతుబకు జార్జిమార్షల్ తనలేఖలో సూచించిన పవరణలను మాలటోవ్ ఆమోదించాడు

కొరియాకు అమెరికా యివ్వ సంకల్పించిన ఆర్థిక సహాయాన్ని, కొరియా తాత్కాలికప్రభుత్వ స్థాపన విషయాన్ని, సోవియట్-అమెరికన్ సంయుక్తసంఘం పరిశీలించాలని మాలటావ్ తన సమాధానంలో సూచించాడు.

సోవియట్ అమెరికన్ సంయుక్త సంఘ సమాలోచనలకు ప్రాతిపదిక

కొరియాలో తాత్కాలిక జాతీయ ప్రభుత్వాన్ని స్థాపించడానికై సోవియట్, అమెరికన్ సంయుక్త సంఘం సమాలోచనలను తిరిగి ప్రారంభించడానికి ప్రాతిపదికగా కొరియాలో ఉన్న సోవియట్ సేనాని కొన్ని సూచనలు చేశాడు. వీటిని మాలటావ్ తన సమాధానంలో ఉదహరించాడు.

ఈ సూచనలు— కొరియా సమస్యకు సంబంధించి మాస్కోలో జరిగిన నిర్ణయాన్ని యే విధమైన ఆలమర లేకుండా బలపరచే కొరియా ప్రజాస్వామికపక్షాల క్రిందనే యీ సోవియట్ అమెరికన్ సంయుక్త సంఘం సమాలోచించాలి, ఈ సంయుక్తసంఘం సాగించే సమాలోచనలలో పాల్గొనవలసిందిగా ఆహ్వానింపబడిన ప్రజాపక్షాలు, మాస్కో నిర్ణయానికి ప్రతికూలత జూపే వ్యక్తులను తమ తరపున ప్రతినిధులుగా పంపకూడదు. ఈ సమాలోచనలలో పాల్గొనే పక్షాలు మాస్కో నిర్ణయానికి స్వతంత్రంగా ఆందోళన జరుపడంగాని, లేక ఆక్షేపణలు తెల్పి సంయుక్త సంఘ సమాలోచనలకు అభ్యంతరం కల్గించడం గాని చేయగూడదు. అలా చేసే పక్షంలో సోవియట్ అమెరికన్, సంయుక్త సంఘ ప్రతినిధులు పరస్పరం ఒక నిర్ణయాన్ని చెప్పి యీ పక్షాలు సమాలోచనలలో పాల్గొనగూడదని చెబుతూ వాటిపై నిషేధం పెట్టవచ్చు"

ఈ సూచనలకు కొరియాలోని అమెరికా సేనాని ప్రతిపాదించిన సవరణలను గూడా మాలటోవ్ తన సమాధానంలో ఉల్లేఖించాడు "మాస్కో నిర్ణయాన్ని సంపూర్ణంగా బలపరుస్తామని ప్రకటిస్తూ చేసినవాలు పెట్టిన ప్రజాపక్షాలు సంయుక్త సంఘ ప్రాథమిక సమాలోచనలలో పాల్గొనవచ్చు."

పై విధంగా ప్రకటనచేసిన పక్షాలు తమ తరపున యీ సమాలోచనలలో పాల్గొనేందుకు ప్రతినిధులను పంపవచ్చు కానియే ప్రతినిధియైనా వ్యక్తంచేసే అభిప్రాయాలు మాస్కో నిర్ణయానికి విరుద్ధంగా ఉన్నాయని, సోవియట్ అమెరికన్ సంయుక్త సంఘం, దీర్ఘంగా విచారించి పిమ్మట అభిప్రాయపడితే ఆ ప్రతినిధి స్థానే మరొక ప్రతినిధిని సమాలోచనలకు పంపమనికోరుతూ, సంబంధించిన పక్షాన్ని యీ సంఘం కోరవచ్చు" యే పక్షానికి సంబంధించిన ప్రతినిధులైనా మాస్కో నిర్ణయాన్ని అమలు పరచడానికై సంయుక్త సంఘంచేసే ప్రయత్నాన్ని విచ్ఛిన్నం చేయడానికై లేక అభ్యంతర పెట్టడానికి పనిచేసే ఆ పక్షానికి సమాలోచనలలో ప్రవేశం లేకుండా చేయవచ్చు." ఈసవరణలను మాలటోవ్ అంగీకరించాడు. ఇక సంయుక్త సంఘ సమాలోచనల పునఃప్రారంభం వాయిదా పడడానికి యే విధమైన కారణం ఉండబోదని తానాశిస్తున్నట్లు మాలటోవ్ తన సమాధానంలో తెలియచేశాడు.

రాణాజిల్లా ప్రమాదస్థితి

బొంబాయి, మే 10 రాణాజిల్లాలో ప్రమాదపరిస్థితి ఇచ్చటనను మే 14 వ తేదీ నుంచి మరిఒకమాసము వరకున్నూ బొంబాయి ప్రభుత్వమువారు పొడిగించినారు. ఈ రాణాజిల్లాల